39284

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

జులై 19, 2009

ర్యాగింగ్ వద్దు బాస్!

Ragging

హ్యాపీబర్త్‌డే

(2009 జులై 19 నుంచి
2009 జులై 25 వరకు)

పి.వెన్నెల
3సం॥జులై-24
విజయ-వెంకట్‌రెడ్డి
షాంపల్లి-నల్లగొండ

బి.సహస్ర(డాలి)
3సం॥, జులై-2006
అనిత-సురేంద్రరెడ్డి
పెనుమాక-గుంటూరు

మోహిత్‌పూనమ్
2సం॥,జులై-19
రేణుక-సురేష్
మంచిపూర్-మెదక్

కె.సశ్యశ్రీ
2సం॥, జులై-21
శైలజ-షణ్ముఖం
ఎమ్మిగనూర్-కర్నూల్

సిహెచ్. జాయ్‌సీ(పాప)
6సం॥జులై-20
శాంతి-రమేష్
ఢిల్లీకోటమ్మవీధి-విజయవాడ

సిహెచ్. ప్రణతి
5సం॥, జులై-23
శకుంతల-అంబదాస్
కరీంనగర్

ఉమామహేశ్వరి
జులై
మణెమ్మ-బాలయ్య
ధన్‌వాడ-మ॥నగర్

షేక్.వసీభి
1సం॥, జులై-2008
షాహినాబేగం-వలీసాహెబ్
యర్రగొండపాలెం-ప్రకాశం

ఎన్. సందీప్
3సం॥జులై-19
పద్మ-లక్ష్మయ్య
అయ్యావారిగూడెం-రంగారెడ్డి

ఎ. హర్షిత
5సం॥, జులై-19
శ్యామలాదేవి-వీర్రాజు
సామర్లకోట-తూ॥గో

సిహెచ్.లోహిత్
జులై-19
రాధ-కేశవరావు
శివకోడు-తూ॥గో॥

ధీరజ్
1సం॥,జులై-24
ఉషారాణి-కృష్ణమోహన్‌రావు
ఏలూరు

ఎ.అక్షయ
1సం॥, జులై-22
రమ-శ్రీను
రుద్రారం-మెదక్

మనలో మాట

కందిపప్పు కోసం...

ఓ సామాన్య మానవుడు నట్టింట్లోనే కూర్చుని తపస్సు మొదలెట్టాడు. అతని నోటి వెంట వెలువడుతున్న శివనామజపం ఉధృతికి ప్రకృతి స్తంభించిపోయింది. ఇలాగైతే జీవకోటి మనలేదని తలచిన శివుడు అతని ముందు ప్రత్యక్షమయ్యాడు

♦ ♦ ♦

"మానవా! కళ్లు తెరువ్. నేను భోళా శంకరుణ్ణి..."

"హా...హరహరా...! వచ్చింది నువ్వేనా?!"

"అవును మానవా! నీ కోసమే వచ్చాను. బాగున్నావా?"

"ఏం బాగులే స్వామీ! ఏదో ఇలా రోజులు నెట్టుకొస్తున్నాం"

"ఏం మానవా! ఏదైనా సమస్యా? నిరాశానిస్పృహలతో మాట్లాడుతున్నావ్! నీకు ఏం కావాలన్నా కోరుకో. క్షణాల్లో నీ ముందుంచుతాను"

"నిజమా స్వామీ! మరి మాట ఇచ్చాక తప్పకూడదు"

"అది మా చరిత్రలోనే లేదు. కోరుకో..."

"అయితే స్వామీ..నాకు కందిపప్పు కావాలి. వేడి వేడి అన్నంలో పప్పు, ఆవకాయ, నెయ్యి వేసుకు తిని ఎన్ని రోజులైందో! చెప్తుంటేనే నోరూరిపోతోంది. స్వామీ ప్రసాదించండి. వెంటనే వండించుకుని తినాలి"

"హా...మానవా! ఇంత ఘోర తపస్సు చేసింది సాదాసీదా కందిపప్పు కోసమా! అరుదైనది, భూలోకంలో లభించనిది మరేదైనా కోరుకో"

"పొరబడ్డారు స్వామీ. నేను అడిగిన కందిపప్పు సరిగ్గా అలాంటిదే. భూలోకంలో దొరికినా కొనడం మా కష్టంగా వుంది. కేజీ పప్పు వంద రూపాయలు పలుకుతోంది. అందుకే స్వామీ నాకు కందిపప్పే కావాలి"

"మానవా నీ మొండి పట్టుదల మానవా! చూడు...నీకు మినరల్ వాటర్ కంటే స్వచ్ఛమైన నీళ్లుకావాలంటే అడుగు. మా గంగనడిగి ఇప్పిస్తా. బాస్మతి బియ్యం కంటే మంచి బియ్యం కావాలంటే కోరుకో. అన్నపూర్ణకు ప్రతిరూపమైన మా పార్వతినడిగి ఇప్పిస్తా. భూలోకంలో మరెక్కడా దొరకని విధంగా చిక్కటి పాలు కావాలంటే కోరుకో. మా ఇంద్రుడి దగ్గరున్న కామధేనువునడిగి ఇప్పిస్తా. కానీ...కందిపప్పు మాత్రం అడక్కు..."

"భూలోకంలో కందిపప్పుకి ఎంత కటకటగా వుందో నీకేం తెల్సు స్వామీ? నాకు కందిపప్పే కావాలి. పైగా మీరు నాకు ముందే మాటిచ్చారు. నేను కోరింది ఇస్తానని"

"మూర్ఖ మానవా? ఎందుకు చెప్తున్నానో అర్థం చేసుకోవే. ఇప్పుడు నీ ఒక్కడితో తీరే సమస్య కాదిది. నేను నీకు కందిపప్పు ప్రసాదించానని తెలిస్తే... తెలుగు ప్రజలంతా తపస్సు ప్రారంభిస్తారు... వారందరికీ ఇవ్వడం నా వల్ల కాదు. అర్థం చేసుకో మానవా"

"స్వామీ! ఇలా అంటున్నానని శపించకే! కందిపప్పు ఇవ్వలేని నువ్వు ఏం దేవుడివయ్యా!"

(భర్తను ఎగతాళి చేసేసరికి తట్టుకోలేక పార్వతి ప్రత్యక్షమై....)

"భక్తా! మీ మానవులకు జ్ఞాపకశక్తి బహు మెండుగా వుంటుందికదా. మీ పాలకుడు వైయస్ ఎప్పుడూ ఏమని చెప్పకుంటాడు? తనది దేవుడి పాలన అనేకదా. రెండవసారి కూడా ఓటేసి మరీ తెచ్చుకున్న ఆ పాలకుడ్ని వదిలిపెట్టి మా పతిదేవుడ్ని ఎందుకయ్యా సతాయిస్తావు! భోళా శంకరుడు, భక్త లోలుడు అయినా నా పెనిమిటిని ఎందుకయ్యా గొడవచేస్తావు? వెళ్లి అదేదో మీ దేవుడ్నే అడగండయ్యా. గోల చేయవయ్యా. వెళ్లవయ్యా...వెళ్లూ..."

✶

ఈ సంచికలో....

టపా	...	2
రుచి	...	3
విజ్ఞానవీచిక	...	6
గని	...	8
కవిత్వమ్	...	10
కొత్త పుస్తకాలు	...	11
అట్టమీది కథ	...	14
క్రైమ్ కథ	...	17
చూద్దామా	...	18
కథ	...	20
నవ్వుల్ పువ్వుల్	...	22
తెల్సా	...	23

ఇంకా...

స్ఫూర్తి ... 4

నా పెద్ద కథలకు మూలం



బాలనేస్తాలు ... 12

ఏదబ్బా...!

సమ్‌థింగ్ స్పెషల్... 24

కుంకుమపువ్వు కబుర్లు



ఉద్యమాలకు జ్వాల 'అమ్మ'

మక్సీం గోర్కీ నవల ప్రచురించి వంద సంవత్సరాలు దాటింది. కోట్లాది మంది ప్రజలను కదిలించింది. ప్రపంచంలో బైబిల్ తర్వాత ఎక్కువ కాపీలు ప్రచురించబడిన పుస్తకమిది. అమ్మ నవల స్ఫూర్తితో లక్షలాది మంది ఉద్యమకారులుగా వివిధ కమ్యూనిస్టు పార్టీల్లో, ప్రజాసంఘాల్లో, విప్లవ పార్టీల్లో పని చేస్తున్నారు. ఆ నవల స్ఫూర్తిని తెలియజేసిన కామ్రేడ్ వై.జోయాగార్కి నా నమస్కారములు. విసునూరు దేశ్‌ముఖ్ గడి గురించి, వారి విలాసవంతమైన జీవితం, క్రూరత్వం గురించి తెలియజేసినందుకు అభినందనలు. వారిని ఎదిరించి పోరాడిన కమ్యూనిస్టుల గురించి రాస్తే బాగుంటుంది.

టి.శ్రీరామమూర్తి,
గాజువాక, విశాఖ.

'కాకి' కామెంట్ మహాద్భుతం

28 జూన్ నాటి ఆదివారం అనుబంధం పుస్తకంలోని కాకి మీద రాసిన ఎడిటోరియల్ మహాద్భుతంగా వుంది. ఎన్నో రోజుల నుండి మన జాతీయ పక్షిగా ఉన్న నెమలి కన్నా కాకి గొప్పది కదా అన్న ఆలోచన నాకుండేది. ఆ అంశం కాకపోయినా, కాకి ఔన్నత్యాన్ని ఎంత గొప్పగా చెప్పారని! అంత మంచి ఎడిటోరియల్ రాసినందుకు ధన్యవాదాలు.

స్ఫూర్తి, ఎద్దుమైలారం.

జాక్సన్ స్టోరీ అభిమానులకు వరప్రసాదం

జులై తొలి ఆదివారం స్నేహలో అట్టమీది కథగా అంజన అందించిన రచన జాక్సన్ అభిమానులకు వరప్రసాదం లాంటిది. వీకెండ్ వికృతాలు(తమాషాగా) ఆసక్తికరంగా ఉంది. 'ఆరోగ్యం' ద్వారా సెరిబ్రల్ పాల్సీ గురించి తెలియజేసిన డా॥పి. నాగభూషణరావు గారికి ధన్యవాదాలు. 'విజ్ఞానవీచిక'లో పనికొచ్చే సూక్ష్మజీవులు అంశం విభిన్న రీతిలో అందించడం బాగుంది. 7వ పేజీలోని జోక్స్ బాగున్నాయి. అనసూయ గారి "షేర్ షాక్" కథ నచ్చింది. 'నెట్ న్యూస్' చిత్రాలు అబ్బురపరిచాయి (బరువులెత్తడం). 'మనలో మాట'గా నీరు పల్లమెరుగునో లేదో గాని పైకమడగటం మాత్రం తప్పడంలేదు!

నేమాన సుభాష్‌చంద్రబోస్,
ఇలిసిపురం, శ్రీకాకుళం.

మరపురాని గళం

జులై 5 వతేదీ ఆదివారం సంచికలో 'మాయమైన పాప్ మాంత్రికుడు జాక్సన్' అన్న వ్యాసం చదవవలసినదే. దైవదత్తం గా వచ్చిన సంగీత కళను అభిమానులకు విందుచేసిన ఇతని గళం – నృత్యం సంగీత ప్రియులు మరువరానిది.

ఆచార్య నూతి నారాయణరావు,
గడ్డిఅన్నారం, హైదరాబాద్.

'అమ్మ' మంచి వ్యాసం

జూన్ 5వ తేదీ సంచికలో వై. జోయాగారు 'అమ్మ' నవలను చదివి ప్రభావితులై ఎలా స్ఫూర్తిని పొందారో వివరించిన తీరు చాలా బాగుంది. 'అమ్మ' నవల జోయా లాంటి మరెందరికో స్ఫూర్తిని, ప్రేరణనిచ్చి మంచి ఉద్యమకారులను, పోరాట యోధులను దేశానికి అందించింది. మంచి మనుగడకు సమాజంలో పోరాటమే ఆయుధం. చెడుపై మంచి జయించాలంటే, మన హక్కులను, అవసరాలను సాధించుకోవాలంటే సంఘటితంగా ఉద్యమ స్ఫూర్తితో సన్నద్ధులం కాకపోతే జరిగేది కాదనేది జగమెరిగిన సత్యం. "మక్సీమ్ గోర్కీ" సృష్టించిన 'అమ్మ' నవల ఎందరినో ప్రభావితం చేసి గొప్ప నాయకులను తయారు చేసింది. సమాజానికి, ప్రజా చైతన్యమనే దీపాన్ని వెలిగించటంలో 'అమ్మ' నవల వొత్తిగా, నిప్పుగా సహకరించి ఉద్యమ వెలుగులను ప్రసరింపచేసింది. "అమ్మ ఇచ్చిన స్ఫూర్తి" తోనే నాటి, నేటి సమాజాలు మనుగడను సాగిస్తున్నాయి. మంచి వ్యాసాన్ని ప్రజాశక్తి స్నేహ వారు, రచయిత అందజేశారు. ధన్యవాదాలు. ఇందులో నాకు బాగా నచ్చిన రెండో వ్యాసం 'వీకెండ్ వికృతాలు'. ప్రస్తుత సమాజంలో వికృత కృత్యాలను, వికటిస్తున్న విలువల సాంప్రదాయాలకు ప్రతీకలుగా వ్యాసం ఉంది. మంచి విశ్లేషణాత్మక వ్యాసం. రచయితకు అభినందనలు. ప్రాచీన సాంప్రదాయ ధోరణులతో నేటి యువత పెట్రేగి చేస్తోన్న వికృతాలు మంచి ఆలోచనలతో, సత్సంబంధాల సంస్కృతులతో మెరుగుపర్చుకోవాలి. ఈ పాశ్చాత్య పోకడలను పక్కన పెట్టి మన సంస్కృతీ సాంప్రదాయాలకు విలువనివ్వాలి. వ్యాసం చాలా బాగుంది.

కె.వి.ఎస్. నరసింహం,
గాజువాక, విశాఖపట్నం.

మాకు నచ్చిన 'తమాషాగా...'

ఈ వారం కవర్‌స్టోరీలో మైఖేల్ జాక్సన్ గురించిన వ్యక్తిగత వివరాలు, సాధించిన విజయాలు వంటివి ఎన్నో మాకు తెలియనివి వివరాలు తెలియజేసినందుకు ఆనందంగా వుంది. వీకెండ్ వికృతాలు అంటూ నేటి క్లబ్బులు, పబ్బుల వింత చేష్టలను వెరైటీగా అందించారు. ఈ తమాషా శీర్షిక మాకు బాగా నచ్చింది. అలాగే షేర్ మార్కెట్ లోని లొసుగులను కథలో చాలా సింపుల్‌గా వివరించారు.

దేశ్‌ముఖ్ రాంచంద్రారెడ్డి అరాచక పాలన గురించి విసునూరు గడి శీర్షికలో తెలుసుకున్నాం. వై.జోయాగారికి స్ఫూర్తినిచ్చిన పుస్తకం 'అమ్మ' అని తెలుసుకున్నాం. ప్రతి ఒక్కరు స్ఫూర్తి పొందే పుస్తకం అమ్మ. ఈ పుస్తకం చదివిన ప్రతి ఒక్కరు ఆ ఉద్యమాల్లో పాల్గొని తమ వంతు సాయంగా ఎంతోకొంత సాయం చేయాలనుకుటారంటే అతిశయోక్తి కాదు.

ఎన్. విశ్వేశ్వరరావు, కాకినాడ.

చక్కటి ఆరోగ్య సలహాలు

జులై 5 ఆదివారం సంచికలోని ఆరోగ్యం శీర్షికలో సెరిబ్రల్ పాల్సీ అంటే ఏమిటి? అది ఎందుకు వస్తుంది? ఎలా వస్తుంది? అనే వివరాలు, ఈ వ్యాధిని ఏ లక్షణాల ఆధారంగా గుర్తించాలి, తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి? వంటి వివరాలు తెలియజేసినందుకు కృతజ్ఞతలు. అలాగే తమాషాగా అంటూ నేటి యువతీ యువకులు వేసే వెర్రి వేషాలు వర్ణించిన విధానం మమ్మల్ని బాగా ఆకట్టుకుంది. చివరి పేజీలో వచ్చిన ఇదోటైపు అంటూ కాండిల్‌తో క్రాఫ్ చేయడమేంటో అసలు అర్థం కాలేదు. అయినా జుట్టు కాల్చుకోవడం కూడా ఒక ఇప్పుడు ఫ్యాషనైపోయిందేమో.

డి. రమ, చీరాల. ★



అరటికాయ బజ్జీలు

ఉల్లిపకోడి



చిప్స్

దద్దోజనం

అరటికాయ బజ్జీలు

కావాల్సిన పదార్థాలు

అరటికాయలు- 6, శనగపిండి- అరకిలో
అల్లం, జీలకర్ర, పచ్చిమిర్చి, ఉప్పు- తగినంత
నూనె- వేయించడానికి సరిపడా

చేసే పద్ధతి

అరటికాయలు చెక్కుతీసి శుభ్రంగా కడగాలి. ముక్కలు కొయ్యాలి. ఈ ముక్కలు చక్రాలుగా కోసుకోవచ్చు. సన్నగా కూడా కోసుకోవచ్చు. అల్లం, జీలకర్ర, పచ్చిమిర్చి, ఉప్పు మెత్తగా నూరాలి. శనగపిండిలో నీళ్ళు కలిపి పలచగా చేసి అన్నిటినీ అందులోవేసి శుభ్రంగా కలపాలి. అరటికాయ ముక్కని కలిపి వుంచుకున్న పిండిలో ముంచి తీసి నూనెలో వేయించాలి. అంతే వేడి వేడి అరటికాయ బజ్జీ రెడీ. తినడమే తరువాయి. చల్లచల్లగా వాన చినుకులు రాలే సమయంలో ఈ బజ్జీ తింటుంటే వుంటందీ... అదుర్స్

ఉల్లిపకోడి

కావాల్సిన వస్తువులు

ఉల్లిపాయలు- అరకిలో, శనగపిండి- అరకిలో
పచ్చిమిర్చి, అల్లం, జీలకర్ర,
ఉప్పు, తినే సోడా - తగినంత,
నూనె- వేయించడానికి సరిపడా

చేసే పద్ధతి

ఉల్లిపాయలు తొక్కతీసి చక్రాల్లా కొయ్యాలి. చిన్న ఉల్లిపాయలయితే ముక్కలుగా కొయ్యవచ్చు. పచ్చిమిర్చి, అల్లం ముక్కలుగా తరిగి శనగపిండిలో కలపాలి. కొంచెం నీళ్ళుచేర్చి అంతటినీ ముద్దలా కలపాలి. జీలకర్ర, ఉప్పు, బాగా కలిసేలా చెయ్యాలి. కాగిన నూనెలో ఈ పిండిని చిదిమి వేయిస్తే సరి. పకోడీలు తయారవుతాయి.

చిప్స్

కావాల్సిన పదార్థాలు

బంగాళ దుంపలు- పావుకిలో
ఉప్పు-1టేబుల్ స్పూన్, కారం-1 టేబుల్ స్పూన్
మాసాలా- 1 టేబుల్ స్పూన్
నూనె- పావుకిలో, అల్లం- కొంచెం

చేసే పద్ధతి

బంగాళదుంపలు ఒకేరకం సైజువి అయితే చిప్స్ చేయడానికి బాగుంటాయి. చిప్స్ కత్తిపీటతోగాని, చాకుతోగాని తరిగేకంటే దాని కోసం ప్రత్యేకంగా తయారు చేసిన సాధనం ఒకటి బజారులో చవకగా దొరుకుతుంది. దానితో అయితే చిప్స్ చెయ్యడం సుఖం. చిప్స్ తరిగేటప్పుడు హెచ్చు తగ్గులు రాకుండా ఒకే మందంలో వుండేటట్టు చూస్తే బాగా వేగుతాయి. చిప్స్ తరిగి వుంచుకొని మూకుడులో నూనె వేసి మరిగించాలి. మరుగుతున్న నూనెలో చిప్స్ కొంచెం రంగు వచ్చేదాకా వేయించాలి. అలా వేగిన తర్వాత తీసి ఒక పళ్ళెంలో వుంచుకోవాలి. అన్నీ వేయించిన తర్వాత- అల్లం, ఉప్పు నూరి మెత్తగా చెయ్యాలి. అల్లం, ఉప్పు కారం, మసాలా పౌడరు అన్నీ కలపాలి. కలిపి, చిప్స్ మీద జల్లి చేతిలో అన్నింటికీ పట్టేలా కిందకి పైకి ఎగతొయ్యాలి. చిప్స్ ఎంతకాలమైనా నిల్వవుంటాయి. ఒక సీసాలో లేదా జాడీలో పోసుకుని వుంచుకుంటే అవసరం వచ్చినప్పుడల్లా వాడుకోవచ్చు.

చిప్స్ గుండ్రంగానే కాకుండా, సన్నగా కూడా తరుక్కోవచ్చు. దేనికయినా పద్ధతి ఒకటే. బంగాళదుంపలతోనే కాకుండా అరటికాయలతో కూడా చేసుకుంటారు. ఏవయినా నిలవ వుంటాయి. మనం జాగ్రత్త చేసుకోవడంలో వుంటుంది.

దద్దోజనం

కావాల్సిన వస్తువులు

బియ్యం - పావుకిలో, పెరుగు- 3 కప్పులు
పాలు- అరలీటరు, అల్లం- కొంచెం, పచ్చిమిర్చి- 4,
ఎండుమిర్చి- 4, నెయ్యి - ఒక టేబుల్ స్పూను,
కరివేపాకు- రెండు రెబ్బలు, పసుపు- చిటికెడు,
ఉప్పు- చాలినంత, మినప్పప్పు- ఒక టేబుల్ స్పూన్,
మెంతులు- కొంచెం, జీలకర్ర- కొంచెం, ఆవాలు-
ఒక టీ స్పూను

చేసే పద్ధతి

పాలు మరగించి చల్లార్చి వుంచుకోవాలి. బియ్యం శుభ్రంగా కడిగి అన్నం వండాలి. వార్చకుండా అత్తెసరులా వండాలి. అన్నం ముద్దగా కాకుండా పొడిపొడిలాడుతుంటే మంచిది. అన్నం వుడికిన తర్వాత ఒక పళ్ళెంలో దిమ్మరించి ఉప్పు, పసుపు వేసి కలిపి ఆరబెట్టాలి. పాలు, పెరుగు కలిపి వుంచుకోవాలి. పాలు వేడిగా కలపకూడదు. బాగా చల్లారిన తర్వాత కలుపుకోవాలి. అందుచేత అన్నం వండకముందే పాలు కాచుకుని వుంచుకోవడం మంచిది. ఒక మూకుడులో నెయ్యిపోసి మినప్పప్పు, పచ్చిమిరపకాయ ముక్కలు, అల్లం ముక్కలు, మెంతులు, జీలకర్ర, ఆవాలు, కరివేపాకు వేయించి ఈ పోపుని పాలు పెరుగుతో కలపాలి. ఇలా మూతపెట్టి కాసేపు వుంచుకోవచ్చు. ఈలోగా అన్నం బాగా చల్లారుతుంది. చల్లారిన అన్నంలో పాలూ పెరుగు పోసి బాగా కలపాలి. పాళ్ళు ఎలా కుదిరినా చేసే పద్ధతిలో చేస్తే దద్దోజనం చాలా రుచిగా వుంటుంది. పల్చగాను, చిక్కగానూకూడా వుండవచ్చు. మరీ పల్చగావుంటే స్పూన్‌తో తినవలసివస్తుంది.



అబ్బూరి ఛాయాదేవి
సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

నా పెద్ద కథలకు మూలం

వరద రాజేశ్వరరావుగారు జ్వైక్ రాసిన 'ఏమల్' అనే కథని కొంతభాగం అనుసరణ చేసి వదిలేశారు. నేను ఆ కథని తీసుకోలేదు. తక్కిన కథల్లో నాకు అన్నిటికన్నా నచ్చిన కథ 'ఎ లెటర్ ఫ్రమ్ ఏన్ అన్నోన్ ఉమన్' అనేది. దాన్ని 'అపరిచితలేఖ' అనే పేరుతో అనుసరణ చేశాను. అది కూడా జ్వైక్ రాసిన మిగిలిన కథల్లాగే పెద్ద కథ. దాని అనుసరణ చేశాక నాకు కూడా తరువాత రోజుల్లో 'గోదావరి', 'ప్రయాణం', 'ఎవర్ని చేసుకోను?' అనే పెద్ద కథల్ని రాయడానికి స్ఫూర్తి కలిగింది. సాధారణంగా నేను చిన్నకథలే రాస్తాను. జ్వైక్ కథలను అనుసరణ చేస్తున్నప్పుడు, పరిసరాలనూ, సంఘటనలనూ, పాత్రల మనస్తత్వాలనూ, ప్రవర్తననూ ఎలా చిత్రించాడో, కథలను ఎలా ప్రారంభించాడో, ఎలా ముగించాడో నిశితంగా గమనించే అవకాశం కలిగింది. ఆ పద్ధతులను కొంత వరకు జీర్ణించుకున్నాను నాకు తెలియకుండానే.

జ్వైక్ కథల్లోని స్థలకాలాలు ఏవైనా, పాత్రల మనోభావాలూ, ప్రవర్తనా సార్వకాలికం, సార్వజనీనం అనిపిస్తాయి. అందుకే అవి మన కథల్లా అనిపిస్తాయి. ఆత్మీయంగా అనిపించి అందరినీ ఆకట్టుకుంటాయి.

ఇరవయ్యేళ్ళ వయస్సు దాటేవరకూ నేను ఏ గొప్ప కథా రచయిత కథలూ ప్రత్యేకంగా చదవలేదు- హైస్కూల్లో చదువుతున్నప్పుడు పాఠ్యగ్రంథంగా ఉన్న ఆర్. కె. నారాయణ్ నవల 'స్వామి అండ్ హిజ్ ఫ్రెండ్స్' తప్ప. మా నాన్నగారి బీరువాలో ఉన్న 'భారతి' పాత సంచికలను చూసే అవకాశం కలిగినా వాటిలోని కథలను అంత శ్రద్ధగా చదవలేదు. తెలుగు వారపత్రికలను కాలేజికెళ్ళేప్పుడు చదవడం మొదలు పెట్టాను. మా వదిన రుక్మిణీ గోపాల్ రాసిన కథలు ఆ పత్రికలలో వస్తూండేవి. అప్పుడు నాకు స్ఫూర్తి కలిగింది కథలు రాయాలని. కుటుంబంలోని వ్యక్తులతోనూ, నా స్నేహితులతోనూ నా అనుభవాల్నీ, వారి పట్ల నా అనుభూతుల్నీ వ్యక్తం చేస్తూ కొంత కల్పన జోడించి కథలు రాయడం మొదలు పెట్టాను.

సాహితీపరుడైన వరద రాజేశ్వరరావు గారితో వివాహం అయ్యాక, ఆయన దగ్గరున్న ఆంగ్లకథా సాహిత్యాన్ని చదివే అవకాశం కలిగింది. ఆయన ముఖ్యంగా కవి కాబట్టి తెలుగులో కవితా గ్రంథాలే ఎక్కువగా ఉండేవి. ఆయన దగ్గరున్న ఇంగ్లీషు అనువాద కథల్లో చెహోవ్ కథలూ, స్టెఫాన్ జ్వైక్ (మనవాళ్లు స్టెఫాన్ జ్వీగ్ అంటారు) కథలూ నన్ను బాగా ఆకట్టుకున్నాయి. స్టెఫాన్ జ్వైక్ కథలు మావారికి చాలా నచ్చేవి. నాకు మరింతగా నచ్చాయి. వాటిలో కొన్నింటిని తెలుగులోకి అనుసరణ చేయడానికి పూనుకున్నాను. కేవలం అనువాదం చేసినప్పటికన్న 'అనుసరణ' చేస్తే తెలుగు పాఠకులను ఆత్మీయంగా ఆకట్టుకుంటాయని అనిపించింది. అప్పటికే చెహోవ్ నాటకం 'ఛెర్రీ ఆర్‌చర్డ్'ని శ్రీశ్రీ, వరదా కలిసి 'సంపెంగ తోట' పేరుతో అనుసరణ చేసి ప్రచురించారు.

వరద రాజేశ్వరరావుగారు జ్వైక్ రాసిన 'ఏమల్' అనే కథని కొంతభాగం అనుసరణ చేసి వదిలేశారు. నేను ఆ కథని తీసుకోలేదు. తక్కిన కథల్లో నాకు అన్నిటికన్నా నచ్చిన కథ 'ఎ లెటర్ ఫ్రమ్ ఏన్ అన్నోన్ ఉమన్' అనేది. దాన్ని 'అపరిచితలేఖ' అనే పేరుతో అనుసరణ చేశాను. అది కూడా జ్వైక్ రాసిన మిగిలిన కథల్లాగే పెద్ద కథ. దాని అనుసరణ చేశాక నాకు కూడా తరువాత రోజుల్లో 'గోదావరి', 'ప్రయాణం', 'ఎవర్ని చేసుకోను?' అనే పెద్ద కథల్ని రాయడానికి స్ఫూర్తి కలిగింది. సాధారణంగా నేను చిన్నకథలే రాస్తాను. జ్వైక్ కథలను అనుసరణ చేస్తున్నప్పుడు, పరిసరాలనూ, సంఘటనలనూ, పాత్రల మనస్తత్వాలనూ, ప్రవర్తననూ ఎలా చిత్రించాడో, కథలను ఎలా ప్రారంభించాడో, ఎలా ముగించాడో నిశితంగా గమనించే అవకాశం కలిగింది. ఆ పద్ధతులను కొంత వరకు జీర్ణించుకున్నాను నాకు తెలియకుండానే.

జ్వైక్ కథల్లోని స్థలకాలాలు ఏవైనా, పాత్రల మనోభావాలూ, ప్రవర్తనా సార్వకాలికం, సార్వజనీనం అనిపిస్తాయి. అందుకే అవి మన కథల్లా అనిపిస్తాయి. ఆత్మీయంగా అనిపించి అందరినీ ఆకట్టుకుంటాయి.

స్టెఫాన్ త్స్వైక్ ఆస్ట్రియా దేశానికి చెందిన యూదు. జర్మన్ రచయిత. ప్రప్రథమంగా మనో విశ్లేషణాత్మక పద్ధతిని సాహిత్యంలో ప్రయోగించిన ప్రముఖ పాశ్చాత్య రచయితల్లో ఒకడు. అతను యూదు కాబట్టి హిట్లర్ 'నాజీ' ప్రభుత్వం అవలంభించిన నిరంకుశత్వానికీ, అణచివేతకీ గురిఅయ్యాడు. నాజీ పోలీసులు అతని ఇల్లంతా వెతికి అతని పుస్తకాల్ని దగ్ధం చేశారు. అప్పుడతను అక్కణ్ణించి తప్పించుకుని ఇంగ్లండులో కొంతకాలం తలదాచుకున్నాడు. ఆ తరువాత బ్రెజిల్‌కి వెళ్ళిపోయాడు భార్యతో సహా. నాజీ ప్రభుత్వం చేస్తున్న ఘోరకృత్యాలనూ, ఆనాటి ప్రపంచ పరిస్థితినీ చూసి, విపరీతమైన మానసిక క్షోభను అనుభవించి, చివరికి భరించలేక, 1942లో తన 61వ ఏట భార్యతో పాటు ఆత్మహత్య చేసుకున్నాడు.

త్స్వైక్ కథలు 'కెలిడోస్కోప్' పేరుతో ఆంగ్లానువాదాలు రెండు సంపుటాలుగా వెలువడ్డాయి (1949, 1951). వీటిలో వివిధ మానవ మనస్తత్వాలనూ, స్త్రీపురుష సంబంధాలనూ ప్రతిభావంతంగా చిత్రించిన కథలెన్నో ఉన్నాయి. ఇతని కథలు ఆలోచింపజేస్తాయి.

త్స్వైక్ కథలు మూడింటిని తెలుగులోకి అనుసరణ చేసిన, 'అపరిచిత లేఖ, ఇతర కథలు' అనే కథా సంపుటి 1956లో ప్రచురితమైంది. అందులో 'భయం', 'హస్తకళ', 'అపరిచితలేఖ' అనే కథలున్నాయి. 1998 లో వచ్చిన ద్వితీయ ముద్రణలో 'అశ్విని' అనే మరోకథని చేర్చాను.

'భయం' మూలకథ చాలాకాలం తరువాత హిందీ చలన చిత్రంగా వచ్చింది. అందులో అశోక్ కుమార్, మాలాసిన్హా, సునీల్‌దత్ మొదలైన వారు నటించారు. పెద్దమనిషి తరహాగా, గంభీరంగా ఉండే ఒక న్యాయవాది భార్యకి ఒక యువ చిత్రకారుడితో పరిచయం అవుతుంది. తనకి పిల్లలున్నారన్న విషయాన్ని పట్టించుకోనంతగా అతని ప్రేమ ప్రలోభంలో పడుతున్న సమయంలో భర్త ఆమె ప్రవర్తనలో వస్తున్న మార్పుని కనిపెట్టి సి.ఐ.డి. పనికి ఒక చిల్లర నటిని వినియోగిస్తాడు. దాని బెదిరింపులకి భయపడి, లంచమిచ్చినా లాభం లేక, చివరికి ఆత్మహత్య చేసుకోబోతున్న తరుణంలో భర్త వారించి, అనునయంగా భార్యను దగ్గరికి తీసుకుంటాడు.

'హస్తకళ' పూర్తిగా భిన్నమైన ఇతివృత్తంతో కూడుకున్న కథ. ఒక పండుగ సందర్భంగా ఒక వీధిలో జనం గుంపులుగా ఉన్నచోట ఒక జేబుదొంగ హావభావాల్నీ, పవర్తననీ అపరాధ పరిశోధకుడిలా కథానాయకుడు పరిశోధన చేసి, విశ్లేషణాత్మకంగా రాసిన పెద్దకథ ఇది. ఈనాటి జీవన వేగంలో ఇటువంటి కథల్ని తీరిగ్గా చదివి ఆనందించే ఓపిక చాలామందికి తగ్గిపోయింది. కానీ, మనస్తత్వ చిత్రణ గురించీ, కథన శైలి గురించీ లోతుగా తెలుసుకోవాలనుకునే కథకులు అందరూ చదవదగిన కథ.

'అపరిచిత లేఖ' ఒక విలక్షణమైన ప్రేమ కథ. చాలా పెద్ద కథ. ఒక్క ఊపున చదివించే కథ. ఒక పదమూడేళ్ళ అమ్మాయి ఎదురింట్లో కొత్తగా దిగిన ఒక పరిణత యువకుడి పట్ల (అతనొక రచయిత) ఆకర్షితురాలవుతుంది. కానీ అతను ఈ పిల్లని పట్టించుకోడు. ఇతర మిత్రులతోపాటు ధనిక స్త్రీలతో కూడా కార్లలో తిరుగుతుండడం చూసినా, అతని పట్ల అంతులేని ఆరాధన పెంచుకుంటుంది. ఈలోగా తల్లితో పాటు వేరే ఊరికి వెళ్ళిపోవాల్సి వస్తుంది. అయినా కొంతకాలం తరువాత హైదరాబాదుకి తిరిగి వస్తుంది ఉద్యోగం వంకతో. అతనితో పొందుకోసం ప్రయత్నించగా ప్రయత్నించగా, చివరికి అతనితో మూడు రాత్రులు గడపగలుగుతుంది. కానీ ఆ అమ్మాయిని అతను గుర్తించడు. ఆ అమ్మాయి గర్భవతి అయి, కొడుకుని కని, స్వాభిమానంతో అతని సహాయం కోరకుండా, ఒంటరిగా పెంచుతుంది. దురదృష్టవశాత్తు ఆ పిల్లవాడు జబ్బుచేసి చనిపోతాడు. కొడుకు శవం పక్కన కూర్చుని గుడ్డి వెలుతురులో తను ప్రేమించినవాడికి ఉత్తరం రాస్తుంది. అప్పటికే ఆమెకి కూడా జ్వరం సోకి మరణం సమీపిస్తోందని తెలుసుకుంటుంది. ఆమె ప్రేమకథని సవివరంగా రాసిన లేఖని ఆమె మరణానంతరం అందుకుని అతను నిర్ఘాంతపోతాడు. అపూర్వమైన ప్రేమకథ ఇది.

'అశ్విని' అనే కథలో కథానాయికని ఒక లంబాడీ యువతిగా చిత్రించాను (అనుసరణతో). తను పని చేసే ఇంటి యజమాని పట్ల గౌరవం, ఆరాధనతో పాటు, అతన్ని నిర్లక్ష్యం చేస్తూ అతనితో పోట్లాడుతూండే యజమానురాలిపట్ల అగౌరవం, అసహ్యం పెంచుకుంటుంది. అతను ఊళ్లో లేని సమయంలో జరిగిన భార్య మరణం ఆత్మహత్యో, ఆ లంబాడీ పని మనిషి చేసిన హత్యో తెలియదు. తోటి నౌకరు చెప్పిన దాన్ని బట్టి ఆమెని పనిలోంచి తొలగిస్తాడు యజమాని. దాంతో విరక్తి చెంది ఆ లంబాడీ యువతి హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకుంటుంది. ఈ కథ చదువుతుంటే ఒళ్లు గగుర్పొడుస్తుంది.

మొదటి రోజుల్లోనే నేను రాసిన వాటిలో కథా నిర్వహణలో కొంతవరకు త్స్వైక్ ప్రభావం వుంది, నాదైన కథన శైలితో పాటు.

★

సాహితీపరుడైన వరద రాజేశ్వరరావు గారితో వివాహం అయ్యాక, ఆయన దగ్గరున్న ఆంగ్లకథా సాహిత్యాన్ని చదివే అవకాశం కలిగింది. ఆయన ముఖ్యంగా కవి కాబట్టి తెలుగులో కవితా గ్రంథాలే ఎక్కువగా ఉండేవి. ఆయన దగ్గరున్న ఇంగ్లీషు అనువాద కథల్లో చెహోవ్ కథలూ, స్టెఫాన్ త్స్వైక్ (మనవాళ్లు స్టెఫాన్ జ్వీగ్ అంటారు) కథలూ నన్ను బాగా ఆకట్టుకున్నాయి. స్టెఫాన్ త్స్వైక్ కథలు మావారికి చాలా నచ్చేవి. నాకు మరింతగా నచ్చాయి. వాటిలో కొన్నింటిని తెలుగులోకి అనుసరణ చేయడానికి పూనుకున్నాను. కేవలం అనువాదం చేసినప్పటికన్న 'అనుసరణ' చేస్తే తెలుగు పాఠకులను ఆత్మీయంగా ఆకట్టుకుంటాయని అనిపించింది. అప్పటికే చెహోవ్ నాటకం 'ఛెర్రీ ఆర్‌చర్డ్'ని శ్రీశ్రీ, వరదా కలిసి 'సంపెంగ తోట' పేరుతో అనుసరణ చేసి ప్రచురించారు.

పర్యావరణం - పరిశ్రమలు!!



ఇటీవల హైదరాబాదు భోలక్‌పూర్‌లో నీరు కలుషితమై అనేకమంది ఆసుపత్రి పాలైన విషయం తెలిసిందే! అదే ప్రాంతంలో తోళ్ళ పరిశ్రమలు విపరీతంగా ఉండడం వాటిని అక్కడి నుండి తొలగించడానికి స్థానికులు ఇష్టపడకపోవడం మనకు తెలుసు. పరిశ్రమలు కావాలి. నిజమే! కాని వాతావరణ, ధ్వని, నీటి కాలుష్యాలకు అతీతంగా మనకు పరిశ్రమలు కావాలి.

పరిశ్రమల్ని- వాతావరణాన్ని సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ అవసరం భవిష్యత్తులో మరింత పెరగబోతోంది.

- డాక్టర్ దేవరాజు మహారాజు

చైతన్య : నీ సహాయ సహకారాలు, అండదండలు ఉంటే నేను ఒక పెద్ద ప్రాజెక్టు చేపట్టబోతున్నా సుధీర్!

సుధీర్ : (నవ్వుతూ) అబ్బో ప్రాజెక్టే! విషయం చెప్పు. నన్ను మునగచెట్టెక్కించకు.

చైతన్య : ఎన్విరాన్‌మెంట్ స్టడీస్ డిప్లమా చేయడానికి సిటీలో ఉన్నాను కదా! అక్కడ ఎంతో మందితో పరిచయాలు పెరిగాయి. ఎన్నో ఆర్గనైజేషన్స్ గురించి తెలిసింది.

సుధీర్ : ఆగాగు. అట్లా ఆగు - నువ్వు కామర్స్ గ్రాడ్యుయేట్‌వి కదా? వాతావరణ పరిరక్షణకు సంబంధించిన కోర్సులో ఎలా దూరావూ? అక్కడ నిన్నెవరు తీసుకున్నారు? దానికి సైన్స్ వాళ్లని కదా తీసుకుంటారు?

చైతన్య : అవును ప్రాధాన్యమిస్తారు. కాని అభిరుచి ఉంటే వేరే వాళ్ళనికూడా తీసుకుంటారు.

హర్షిత : హలో చైతన్యా! ఏమిటీ తీసుకునేది? (నవ్వుతూ) ఇదిగో ముందు ఈ కాఫీ తీసుకోండి.

సుధీర్ : హర్షిత నీకు తెలుసా? మన చైతన్య ఎన్విరాన్‌మెంట్ స్టడీస్‌లో డిప్లమా చేసొచ్చాడట.

హర్షిత : అవునా అన్నయ్యా! వాళ్ళ శైలూ ఆ మధ్య ఎప్పుడో చెప్పిందిలే.

సుధీర్ : అది కాదు ఆశ్చర్యం. మనవాడు కామర్స్‌లోంచి ఎన్విరాన్‌మెంట్‌లోకి ఎలా దూకాడు అనేది నాకు అర్థం కావడం లేదు.

చైతన్య : ఎన్విరాన్‌మెంట్ స్టడీస్ అంటే అది అందరికీ కావాల్సిన చదువు సుధీర్. దానికి కామర్స్ వాళ్ళు, ఆర్ట్స్ వాళ్ళూ అని విభజనల్లేవ్. పర్యావరణాన్ని కేవలం సైన్స్ చదివిన వాళ్ళే పరిరక్షించుకోవాలా? మిగతా పౌరులకు బాధ్యత లేదా? వాళ్ళు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం లేదా? సంగీతం, సాహిత్యం, వైద్యం ఎలాగయితే అందరికీ ఉపయోగపడతాయో... పర్యావరణానికి సంబంధించిన జ్ఞానం కూడా అందరికీ అవసరమే, సుఖంగా, ఆరోగ్యంగా బతకాలంటే అందరూ బాధ్యత వహించాల్సిందే!

సుధీర్ : ఏరోయ్! నీలో చాలా మార్పు వచ్చిందే. ఉపన్యాసాలు మొదలు పెట్టావ్. బాధ్యత అంటున్నావ్.

చైతన్య : అవున్రా. నాలో మార్పు వచ్చింది. నిజమే. నేనొక పర్యావరణ కార్యకర్తని కాబోతున్నాను. ఎన్విరాన్‌మెంట్ యాక్టివిస్ట్ అన్నమాట.

సుధీర్ : ఈ పర్యావరణాన్ని ఎలా రక్షించుకోవాలో, మంచి పౌరులుగా మన బాధ్యత ఏమిటో? ఊరూరా, వాడవాడా తిరిగి చెప్పాలనుకుంటున్నాను. ముఖ్యంగా స్కూలు, కాలేజిల్లోని విద్యార్థులకు ఈ విషయాలు మరింత శ్రద్ధతో చెప్పాలనుకుంటున్నాను. ఎందుకంటే భావి భారత పౌరులు వాళ్ళేకదా!

సుధీర్ : హాయిగా చదువుకున్నావు. ఏదో పెద్ద ఉద్యోగంలో స్థిరపడతావని మేమనుకుంటుంటే.. నీకు ఇదేం ఆలోచనరా? అందులో బాగా ఉన్నవాడివి. పలుకుబడి, పరపతీ ఉన్నవాడివి. నీకు మంచి ఉద్యోగం దొరకడం కష్టమైన పనికూడా కాదు...

హర్షిత: నువ్వేంట్రా అన్నయ్యా! పిచ్చోడిలా మాట్లాడుతున్నావ్. ఆయనకేం తక్కువని ఉద్యోగం చేస్తారు? కావాలంటే నాలాంటి వారికి పది మందికి ఉద్యోగాలివ్వగలరు. (అందరూ నవ్వుతారు)

చైతన్య : నవ్వులాట కాదు హర్షిత! సీరియస్‌గానే నిర్ణయించుకున్నాను. ఎన్విరాన్‌మెంట్ యాక్టివిస్ట్‌గా రంగంలోకి దూకబోతున్నాను. ఒక్కసారి ఆలోచించండి. మనమెంతటి కలుషితమైన వాతావరణంలో బతుకుతున్నామో. ఈ భూమి, గాలి, నీరు, అన్నీ కాలుష్యాలతో నిండిపోతున్నాయి కదా? రాను రాను పరిస్థితి మరింత దిగజారుతోంది.

సుధీర్ : అంత నిరాశగా మాట్లాడుతావేం చైతన్య! మనకు స్వాతంత్ర్యం లభించినప్పటి నుండి దేశం ఎంత ప్రగతిని సాధించింది? సాంకేతిక, పారిశ్రామిక రంగంలో మనం ఎంత అభివృద్ధిని సాధించాం?

హర్షిత : అది నిజమేలేరా అన్నయ్య! కాని వాటి దుష్ఫలితాలను గుర్చి కూడా ఆలోచించమంటున్నారు చైతన్య.

చైతన్య : అవును! పరిశ్రమల వల్ల రసాయనిక పదార్థాలు, అణుధార్మిక మూల పదార్థాలు, విషవుగాలులు మన ఆధునిక నాగరిక జీవితాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. పరిశ్రమలు పెరగాల్సిందే కాదనను. అవే మన నాగరిక జీవనానికి ప్రతిబింబాలు. మరి పరిశ్రమలు పెరగకపోతే ఈరోజు మనం...

హర్షిత : (మధ్యలో అందుకని) అరరే ఛాన్స్ పోయింది. మీరు ఇండస్ట్రీస్ గుర్చి వ్యతిరేకంగా అంటే నెగటివ్‌గా ఏమైనా కామెంట్ చేస్తారేమో... దెబ్బలాడుదామని అనుకున్నాను.

సుధీర్ : ఒరేయ్ చైతన్యా! ఈ మధ్య మా హర్షిత ఇండస్ట్రీస్ మేనేజ్‌మెంట్ మీద పరిశోధన ప్రారంభించిందిలే– అదీ బడాయి.

చైతన్య : ఆరెరె. మరి చెప్పరేం? అలాగైతే హర్షిత నా పనిలో తప్పక సహాయపడుతుంది. ఏం హర్షితా ఏమంటావ్?

సుధీర్ : ఏమంటుంది? ఆమె ఓ వైపు పరిశ్రమలు కావాలంటుంది. నువ్వు మరోవైపు కాలుష్యాలు వద్దంటున్నావ్. ఈ రెండు ఎలా కుదురుతాయి?

హర్షిత : ఎందుకు కుదరవూ? కుదురుతాయి. పరిశ్రమలు పెంచుకుంటూనే వాటివల్ల కలిగే కాలుష్యాలను తగ్గించుకుంటూ ఉండాలి. అప్పుడే ఈ ఆధునిక జీవితంలో బాలెన్స్ కుదురుతుంది.

చైతన్య : యు ఆర్ అబ్సల్యూట్లీ కరెక్ట్ హర్షిత! మీ అన్నయ్య కన్నా నువ్వే తెలివిగలదానివై పోయావు సుమా!

సుధీర్ : (గొణుగుతూ) తెలివి... మీరే పోయిందిరా బాబు. (నవ్వులు)

చైతన్య : ఒరేయ్ సుధీర్. నీ లాంటి వాళ్ళంతా ఒక విషయం తెలుసుకోవాలిరా.. ఇప్పుడిక్కడ మన ముగ్గురికీ ఒక సంబంధం ఉంది. అవునా? అలాగే ఈ భూమి మీద ఉన్న ప్రాణులన్నింటికీ ఒక సంబంధం ఉంది. అదెంతో ముఖ్యమైంది. ఇకపోతే ఈ ప్రాణులకు అవి జీవించి ఉన్న వాతావరణ పరిస్థితులకూ ఉన్న సంబంధం మరీ మరీ ముఖ్యమైంది. అదిగో దాన్ని మనం నిలుపుకోవాలి.

సుధీర్ : సారీరా చైతన్యా! నువ్వు కష్టపడి చెప్పావుగానీ, నాకేమీ అర్థం కాలేదు.. ఈ బంధాలు.

హర్షిత : యేం లేదురా అన్నయ్యా! ప్రాణులమధ్య స్నేహం, సుహృద్భావం ఎంత అవసరమో–ప్రాణులు తమ చుట్టూ ఉన్న వాతావరణాన్ని తమకు అనువుగా .. అనుకూలంగా మార్చుకోవడం కూడా అంతే ముఖ్యం.. అంతే అవసరం అని చెబుతున్నారు చైతన్య.

సుధీర్: ఒహ్హొహ్హొ అదా. బావుంది. కాని ఇప్పుడు సమస్య ఏమిటి? సొల్యూషన్ అవునా?

చైతన్య : అవే మరి. పరిశ్రమలు వదిలే విషపూరితమైన మలినాలు, మానవ విసర్జితాలు.. సేంద్రియ పదార్థాలు... ఇవిగాక వ్యవసాయ భూముల్లోంచి వరద నీరు కొట్టుకు వచ్చినపుడు పొలాల్లో చల్లిన పెస్టిసైడ్స్ కూడా కొట్టుకు వస్తాయి. ఇవన్నీ చెరువుల్లో సరస్సులో, నదుల్లోనే కదా కలుస్తున్నాయి.

సుధీర్ : ఎక్కడో చదివాను. చైనాలో సేంద్రియ పదార్థాలు నష్టపోకుండా పొలాల్లో వేసి ఉపయోగించుకుంటారట.

హర్షిత : అది నిజమేగాని, మీకింకో విషయం చెప్పనా? మొజెస్ కంటే ముందు రోజుల్లో జోరాష్ట్రియన్స్ సేంద్రియ విసర్జితాలను, ఇతర చెత్తను నదుల్లో వేయడాన్ని నిషేధించారు.

చైతన్య : చూడండి మరి? అంతటి పురాతన కాలంలో పర్యావరణ పరిరక్షణ గుర్చి ఎంత అవగాహన ఉందో... ఇప్పుడు మనవాళ్ళేం చేస్తున్నారు? మంచినీటి సరస్సుల్లో, చెరువుల్లో, నదుల్లో పరిశ్రమల మలినాలు వదులుతున్నారు. ఫలితం ఏమవుతుంది? మనిషికి ఆహారంగా ఉపయోగపడే చేపలు చనిపోతున్నాయి. అందులో ఉండే జీవులన్నీ చనిపోతున్నాయి. తాగడానికి ఉపయోగపడే మంచినీరు పనికి రాకుండా పోతుంది. అంటే నీరు భౌతికంగా, రసాయనికంగా జీవపరంగా అపరిశుభ్రమౌతుంది. నీటి రంగూ, రుచి, వాసన మారిపోతుంది. ఉష్ణ సంబంధమైన మార్పులు వస్తున్నాయి.

హర్షిత : అందులో ఒక కర్మాగారం కాదు, ఒకరకమైన మలినాలు కావు. ఎన్నో కర్మాగారాలు.. ఎన్నో రకాల మలినాలు.. ఎన్నో రకాల రసాయనాలు మళ్ళీ ఆ రసాయనాల మధ్య జరిగే రసాయనిక చర్యలు– అందుకే మలినాలు వదిలే చెరువుల్లో, నదుల్లో నీరు డెడ్ వాటర్ అయిపోతుంది. భారతీయులు అతి పవిత్రంగా భావించే గంగ, యమున, వంటి ఎన్నో నదులు ఈ విధంగానే మురికి కాలవలై పోయాయి.

సుధీర్ : పురాతన భారత దేశంలో కొంత కాలానికి ఊరు ఊరే వలస వెళ్ళి ఇంకోచోట వెలిసేది. అలా చేస్తుండడం వల్ల విడిచి పెట్టబడ్డ గ్రామాల్ని ప్రకృతే నిదానంగా శుభ్రపరుకుంటుందని వాళ్ళకు ఒక నమ్మకముండేదట. ఇంతెందుకు సింధూలోయ లోని తవ్వకాల్లో కూడా ఆనాటి ప్రజలు చక్కని ఆరోగ్య నిర్వహణా పద్ధతులను అవలంభించే వారనడానికి సాక్ష్యధారాలు లభించాయి కదా?

చైతన్య : (నవ్వుతూ) హర్షిత ! మీ అన్నయ్యకు ఇప్పటి విషయాల కన్నా చిన్నప్పుడు చరిత్రలో చదువుకున్న విషయాలు బాగా గుర్తున్నాయి సుమా?

సుధీర్ : అవునోయ్ నిజమే మరి. నేటికి మూలాధారం నిన్ననే కదా? చరిత్ర లేనిది ఇవాళ మనమెక్కడున్నాం? గతం తెలుసుకుంటూ ఉండాలి. భవిష్యత్తులోకి దూసుకుపోతూ ఉండాలి.

అందరూ : హియర్! హియర్ !! (చప్పట్లు)

★

సీరియల్

గని

జరిగినకథ

బికాస్ తిరిగి వారితో కలిసి పనిచేయడానికి అంగీకరిస్తాడు. మరోవైపు కార్మికులు గని నుంచి ఇంటికి వెళ్లే దారిలోనే సారా కొట్టు ఒకటుంది. ఎక్కువశాతం కార్మికులు అక్కడ ఆగి సారా సేవించాకే ఇంటికెళు తుంటారు. సారా చుక్క గొంతులోకి జారగానే ఇక ఎక్కడెక్కడి సంగతులో గుర్తొచ్చి చెప్తుంటారు కొందరు. తోటి కార్మికుల గురించి, గని మేనేజర్ గురించి, గని యజమాని గురించి ...ఇలా ఒకరేంటి తమకు తెలిసిన ప్రతి ఒక్కరి గురించి పెద్దగా అరుస్తూ చెప్పుకుంటుంటారు. పీకలదాకా తాగిన ఒక కార్మికుడు గని యజమాని గురించి చెప్పనారంభిస్తాడు...ఆ తర్వాత...

తమిళ మూలం : కె. చిన్నప్పభారతి

అనువాదం : వి. వెంకటేశ్వర

(పదహారవ భాగం)

"యజమాని బంగళా కాపలాదారుకు జబ్బు చేసింది. అతడు కోలుకునేదాకా నన్నక్కడ కాపలా కోసం నియమించారు. వారం రోజులపాటు కాపలా కాశాను. అది యజమాని ప్రత్యేకంగా కట్టుకొన్న బంగళా. మొత్తం బంగళాను రోజూ మందు కలిపిన నీటితో శుభ్రంగా కడిగి, అద్దంలాగా ఉండేట్టు చూసుకోవాలి...' అని చెబుతుంటే, ఒకడు అడ్డుకొని "ఆసుపత్రిలో ఇలా మందు కలిపిన నీటితో శుభ్రం చేస్తారని తెలుసు. యజమానికి వెర్రెక్కిందా ఏం?" అనేసరికి అందరూ గట్టిగా చప్పట్లు కొట్టారు.

అతడు కొద్దిసేపు ఆలోచనా మగ్నుడయ్యాడు. దేనికో కలవర పడుతున్నట్టు కనిపించాడు. ఇంతలో తేరుకొని చిరునవ్వుతో ఇలా చెప్పగలిగాడు.

"వెధవల్లారా! కుక్కలూ, కోళ్లూ, పందులూ, పిల్లలూ, ఇలా అందరూ నానా రభస చేసిన మన ఇండ్లలాగా అదేమన్నా అసహ్యంగా ఉంటుందా? ఎప్పుడూ సువాసనలు విరజిమ్ముతుంటుంది. స్వర్గలోకంలా ఉంటుంది. పురుగూ పుట్రా ఛాకుండా ఉండాలని మందు కలిపిన నీళ్ళు చల్లమంటారు. పంది బురద మెచ్చు పన్నీరు మెచ్చునా! అన్నట్టు మీ బుద్ధులు ఎక్కడికి పోతాయి" అంటూండగానే మరొకడు అడ్డు తగిలి 'ఉపోద్ఘాతం చాలు! అసలు విషయం చెప్పు' అడిగాడు.

"బట్టతల మీద వెంట్రుకలు మొలుస్తాయి. మీ పాడుబుద్ధులు మారతాయా? నే చెప్పేది వినండి" ఆజ్ఞాపిస్తున్నట్టు చెప్పాడు.

"యజమాని పడగ్గది కిటికీ జాగ్రత్తగా తుడుస్తున్నాను. లోపల్నించి గొళ్ళెం పెట్టుకోలేదు కాబోలు. ఓ రెక్క కొద్దిగా తెరుచుకొంది. పట్ట పగలే యజమానీ, ఓ మహిళా శృంగారంలో మునిగి తేలుతున్నారు. యజమాని కన్నా మనమే ఎంతో నయం"అంటూ తుపుక్కున ఉమ్మి వేశాడు. "యజమాని ఏవేవో అడుగుతున్నాడు. ఈ తీపి కబుర్లన్నీ కొద్దిసేపటికి మాత్రమేనని తెల్సు. నాకేం తీసుకొచ్చారో చెప్పండి" అని ఆమె అడిగింది. యజమాని దిగ్గున లేచి, గబగబా వెళ్ళి పట్టు గుడ్డలతో కప్పిన నగలపెట్టె తెచ్చాడు. అందులోంచి ఏవేవో నగలు ఆమెకు అందించాడు. రోజుకో ఆడదాన్ని దీని కోసమే తీసుకొస్తున్నాడని గ్రహించాను. మనం మన ఆడవాళ్ళకు మరో జత బట్టలు కొనివ్వలేని స్థితిలో ఉంటే యజమాని మన కండల్ని పిప్పిచేసి, ఇలా జల్సా చేసుకొంటున్నాడు" యజమాని తాలూకు వివరాలు తెలియజేసినందుకు గర్వంగా నవ్వాడతడు.

చర్చ మరింత కొనసాగేదే గానీ, పొద్దున్నే పనిలోకి వెళ్ళాలన్న విషయం జ్ఞప్తికి రావడంతో ఒక కార్మికుడు అన్నాడు "ఇళ్ళ దగ్గర మన పెళ్ళాలు మనకోసం, ఎదురుచూస్తుంటారు. ఏం మాట్లాడుకొన్నా పొద్దున ఆరుగంటలకల్లా గనిలో కాలుమోపక తప్పదు కదా"

"లెయ్యండి లెయ్యండి. మొదటి ఆట ముగిసింది. రెండో ఆట తమ తమ ఇండ్లలో ఆడుకోండి" అనడంతో అందరూ నవ్వుతూ లేచారు.

❀ ❀ ❀

బికాస్ చౌదరి, దిలీప్ పాశ్వాన్‌లు కార్మిక సంఘానికి అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. ఇలా కార్మిక సంఘం ఏర్పాటు చేయడానికి బికాస్ చౌదరికి ఉన్న పూర్వానుభవం బాగా ఉపకరించింది. కార్మికులు గురుతర బాధ్యత తనపై మోపారు. వాళ్ళకు విద్య, అవగాహన, త్యాగగుణం కలిగించాలి. రోజువారీ సమస్యల నుంచే వాళ్ళు తమ ప్రాపంచిక దృక్పథాన్ని వికసింపజేసుకొనేలా చేయాలి. మొదట కొంత ఇబ్బందిగానే ఉంటుంది. నిశ్చల నిశ్చితాల్లాంటి అభిప్రాయాల నుంచి వాళ్ళు క్రమక్రమంగా విముఖులై కొత్తబాట వెదుక్కోవాల్సి ఉంటుంది. కార్మికులకిది ఆత్మపరీక్ష.

ఏటి గట్టున ఆలోచిస్తూ కూచున్నాడు బికాస్ చౌదరి. చుట్టూ కానగచెట్లు. దట్టంగా పెరిగిన పొదలు. కాకులు, మైనాలు, హాట్సిలాచ్ పక్షులూ చెట్లమీదా పొదలమీదా ఎగురుతూ, సందడి చేస్తున్నాయి. ఒక చెట్టుకేసి చూశాడు బికాస్. ఆ పండ్లను ముక్కుతో పొడుస్తోన్న పక్షులు. దాని రుచి వీటికి పూర్తిగా తెలుసా? దాని తియ్యదనం మెత్తదనం సాటిలేనివి. ఈ పండ్ల యొక్క మెత్తదనమూ తియ్యదనం కలగలిస్తే...ఓహ్! అద్భుత సమ్మేళనం. ఎంత ప్రత్యేకం. చలికాలం వెళ్ళిపోగానే ఆ చెట్టు తన పండ్లను రాల్చేసుకొని బోసిగా నిల్చుంటుంది మరో చలికాలం ఎదురుచూస్తూ .

నీటిమట్టం తగ్గుముఖం పట్టింది. గ్రామస్తులు చేపలు పడుతున్నారు. బేడిస, కొరమీను.... ఇలా రకరకాల చేపలు తుళ్ళి పడుతున్నాయి. వలల్లోంచి బయటపడిన చేపలు నేలమీదపడి గిలగిలా కొట్టుకొంటున్నాయి. పిల్లలు వాటిని చేతుల్లోకి తీసుకోవడం, అవి వాళ్ళ చేతుల్లోంచి నేలమీది జారడంగా దాగుడుమూతలాట. పిల్లల నుంచి తప్పించుకోవచ్చుగానీ మా దగ్గర్నుంచి తప్పించుకుపోలేరులే అంటూ కాకులు, గద్దలు, ఇతర పక్షులూ చేపల్ని ముక్కున

కరుచుకొని ఎగురుతున్నాయి.

ఈ దృశ్యాన్ని బికాస్ ఆసక్తిగా గమనిస్తున్నాడు. యాజమాన్యం వారు దోపిడీ అనే వలలో కార్మికులు అనే చేపల్ని కాకులూ, గద్దల్లాంటి అధికార యంత్రాంగం హింసిస్తున్నట్లు అతడికి అనిపించింది.

చెట్లులేని చోట ఆముదమే మహావృక్షం అన్నట్లు కార్మిక సంఘమే లేని చోట సాహసించి పనిచేసినందుకు ప్రస్తుతం అధ్యక్షుని పదవీబాధ్యతలు వచ్చాయని భావించాడు. వట్టి సాహసం ఒక్కోసారి ప్రమాదకారిగా పరిణమించవచ్చు. తాత్విక దృష్టి, రాజకీయ అవగాహన, నిర్ణయాలు తీసుకోవడంలో స్పష్టత అవసరమని అనుకొన్నాడు. ప్రజల ఆందోళనలకు ప్రాధాన్యం ఇవ్వడంతో బాటు ఆర్థిక రాజకీయ, ఆర్థిక పరిజ్ఞానం కలిగించే పత్రికలు, పుస్తకాలూ చూడసాగాడు.

అతనికి నూతనోత్తేజం కలగడంతోబాటు కొన్ని భ్రమలు కూడా ఏర్పడ్డాయి. అణువణువునా అగ్నికీలలు అల్లుకొంటున్నాయి. నిలువెల్లా కంపించిపోతోంది. కార్మికుల వ్యథాభరిత జీవనాన్ని దోపిడీ కారులు చేస్తోన్న నిలువుదోపిడీనీ వివరిస్తున్నట్టుగా ఉంది. అతనిలో లోలోపల లావా ఎగసిపడుతోంది. అతడికి ఎవరినైనా ఢీకొనే ధైర్యం వచ్చింది. భయంతో గజగజలాడే కార్మికులకు, ఏ సమస్యనైనా ఎదుర్కొనే తెగువనిచ్చింది. గొర్రెలమందలా ఉండిన కార్మికులకు ఆత్మవిశ్వాసం హెచ్చింది. బికాస్ మనస్సులో సరైన మార్గంలోనే ప్రయాణం చేస్తున్నానన్న నమ్మకం బలపడింది.

అతడిలో అంతస్సంఘర్షణ. కుటుంబం, సంబంధ బాంధవ్యాలు విచ్ఛిన్నమవుతున్నట్టు ఉద్విగ్నత. అక్కాబావలే తనకు సర్వస్వమూ. తమ తల్లిదండ్రులకు ముగ్గురు బిడ్డలు. అక్కయ్య అందరికంటే పెద్దది. తరువాత అన్నయ్య. ఆ తరువాత తాను. తల్లిదండ్రులు ఓ భూస్వామి దగ్గర పనిచేసేవారు. తండ్రి పాలేరు. పొద్దున పశువుల కొట్టంలో పేడ ఎత్తడం, కుడితి పెట్టడం, ఆవుల్ని బయళ్ళలో మేపడం, మధ్యాహ్నం తిరిగొచ్చాక కుడితి తాగించడం, విశ్రమింపజేయడం తనకు దొరికే కలో, గంజో తాగి మళ్లీ ఆవులు మేపడం, ఇది కాకుండా వంట చెరుకు తీసుకురావడం, నాటు వేయడం, ఇలా ఒకటేమిటి! అన్ని పనులూ చేయాల్సి వచ్చేది. తల్లికి మేకలు మేపడం, కలుపు తీయడం, కోత పని, తూర్పారపట్టడం వగైరా పనులు.

కామందులు, తమ దగ్గర పనిచేసే కూలివాళ్ళ పిల్లలతో కూడా పనులు చేయించుకోవడం మామూలే. అది వారికి మించిన పని. పెద్దలు చేసే అన్ని పనులూ పిల్లలు కూడా చేయాలి. అన్నయ్యకు ఎనిమిదేళ్ళు. కొబ్బరికాయలు కోసిపెట్టమని పురమాయించాడు కామందు. చెట్టెక్కి కాయలు కొడుతున్నప్పుడు నాగుపాము వాడిని కాటేసింది. వాడు భయపడకుండా గబగబా చెట్టు దిగొచ్చాడు. కామందు వాడి తల్లిదండ్రులతో "పాముకాటుతో పోవాలని రాసిపెట్టుంటే మనమేం చేయగలం? పాముల రాజయ్య దగ్గర మంత్రం వేయించండి" అన్నాడు నిర్లక్ష్యంగా. గాయపడే సన్న జీవాల పట్ల చూపేంత శ్రద్ధయినా లేకుండా పోయింది. మంత్రం ఫలించక, పిల్లవాడి ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. బంజరుభూమిని నష్టపరిహారంగా ఇచ్చాడు ఖామందు. యథాప్రకారం కామందుగారి దగ్గర పనిచేస్తూ, తమ పొలంలో జొన్నలు, అలసందలు చల్లారు. ఇప్పుడు పని రెట్టింపయింది కుటుంబ సభ్యులందరికీ. భూమి ఇచ్చానన్న మిషతో కూలి తగ్గించాడు కామందు. ఎంతోకొంత భూమి దక్కిందన్న సంతోషం తక్కిన బాధలన్నిటినీ మరపింపజేసింది. భూకాంక్ష ఆకలికన్నా బలమైంది కాబోలు!

అక్కయ్యకు పెళ్లి చేశారు. ఎందుకూ కొరగానిదనుకొని భూస్వామి ఇచ్చిన

ఆలయ పవిత్రత కోసం చేసే క్రతువుల ఖర్చంతా కామందు భరించాలి. ఒకవేళ భూమి విలువ కంటె ఎక్కువగా ఖర్చు పెట్టాల్సి వస్తే, అందుకు పరిహారంగా బికాస్ తండ్రి కామందు దగ్గర వెట్టిచాకిరీ చేయాలి.

కామందు ఏ మాత్రం పట్టించుకోని, ఏనాడూ ఎవరూ దుక్కిదున్నని బంజరు భూమిని కేవలం తన రెక్కల కష్టంతో బంగారు భూమిగా మార్చాడు. అది కాస్తా చేజారిపోతోంది. అంతేగాదు, ఎప్పటికీ బయట పడలేని విధంగా బానిసతనపు సంకెళ్ళు అతడ్ని గట్టిగా బంధిస్తాయి. ఎవరో గుండెల్ని పిండేస్తున్నట్టు తీవ్ర వేదన, ఒళ్ళంతా తేళ్ళు కుడుతున్నట్టు సలపరం. "దేవుడా! మమ్మల్నెందుకు పుట్టించావు? కనీసం జంతువుగా పుట్టించినా, అంటరాని తనం అంటకుండా బతికేవాళ్ళం కదా!" అనుకొంటూ వెక్కి వెక్కి ఏడ్చాడు.

ఆ ఎకరా బంజరు భూమి వల్ల కలిగిన ప్రయోజనం ఏమిటంటే, రాజనాలు పండే ఓ ఎకరా భూమి కలిగిన అల్లుడు దొరికాడు. అక్కయ్యకు పెళ్లి చేయగల్గడం తమ కుటుంబానికి ఊరటనూ, తృప్తినీ కలిగించింది. ఇంతలో నెత్తిన పిడుగుపాటు!

తాను దానం చేసిన బంజరు భూమిలో జొన్నలు, అలసందలు, కాయగూరలు పండుతుండడం కామందు మనసులో మత్సరాన్ని రేపింది.

ఓ రోజు తన తండ్రి మందలోని లేగదూడ మీదికి ఓ ఆంబోతు ఉరికి, పొడవసాగింది. దాన్ని తరిమేయాలని తండ్రి ప్రయత్నించాడు. అది పారిపోకుండా, అతడ్ని కుమ్మేయాలని ముందుకు ఉరకడంతో ప్రాణభయంతో అతడు కాలికి బుద్ధి చెప్పాడు. అది వెంట పడడంతో వేరే గత్యంతరం లేక, ఎదురుగా కనబడ్డ దుర్గమ్మ గుడిలో దూరాడు. అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించడానికి వచ్చిన పూజారి అగ్గిలంమీద గుగ్గిలం అయ్యాడు. అస్పృశ్యుడి ప్రవేశంతో ఆలయ పవిత్రతకు భంగం కలిగిందంటూ కేకలు వేయసాగాడు. ఊరంతా అక్కడ గుమిగూడింది. పొలం మీద కన్నేసిన కామందు, అంది వచ్చిన అవకాశాన్ని జారవిడవకూడా దన్నుకొన్నాడు -అదను చూసి కోడిపిల్లను తన్నుకుపోయే గద్దలా.

"ఆలయంలో ఓ అస్పృశ్యుడు ప్రవేశించడం వల్ల అమ్మవారు కన్నెర్రజేస్తుంది. ఒక్క వ్యక్తి దుశ్చర్య వల్ల ఊరు ఊరంతా అమ్మవారి ఆగ్రహాన్ని చవిచూడాల్సి ఉంటుంది. ఆమెను శాంతింపజేయడానికి ఎన్నో క్రతువులు చేయాలి. ఇంతకంటే ఈ అస్పృశ్యుడు ఆంబోతు చేతుల్లో చచ్చి ఉంటే మేలుకదా?" అనుకొన్నారు గ్రామస్తులు. ఎంత కులవివక్ష!

బికాస్ తండ్రి మొలకు చుట్టుకొన్న పాతగోచీ జారిపోతోంది. అతడు నిలువెల్లా వణికిపోతున్నాడు. బతుకు మీద తీపితో తనకు తెలియకుండా తాను చేసిన పనిని తలచుకొని ఆలోచించడానికి కొద్దిపాటి వ్యవధి దొరికి ఉంటే అతడిలా చేసేవాడు కాదేమో! ఆంబోతును ఎదిరించి, మృత్యువు ఒడిచేరడానికే ఇష్టపడే వాడేమో! ఈ దురహంకారులు పెట్టే చిత్రహింస కంటే చావే నయమని భావించేవాడేమో!

"నా పాలేరని చూడకుండా ఆలయ పవిత్రత కోసం ఏం చేయాలో చెప్పండి" గ్రామస్తులను ఉద్దేశించి అన్నాడు కామందు గంభీర స్వరంతో.

అంత ఖర్చు తాను భరించగలడా? తను, కుటుంబం మొత్తం అమ్ముడుబోయినా అంత డబ్బు రాదు కదా! బికాస్ తండ్రి గోచి తడిసిపోయింది. తొడమీద మూత్రం చారికలు కట్టింది. నోరు తెరవలేని పరిస్థితి.

చివరకు గ్రామస్తులంతా కలిసి తీసుకొన్న నిర్ణయం ప్రకారం కామందు దానం చేసిన భూమిని తిరిగి ఆయనకే దఖలు పరచాలి. ఆలయ పవిత్రత కోసం చేసే క్రతువుల ఖర్చంతా కామందు భరించాలి. ఒకవేళ భూమి విలువ కంటె ఎక్కువగా ఖర్చు పెట్టాల్సి వస్తే, అందుకు పరిహారంగా బికాస్ తండ్రి కామందు దగ్గర వెట్టిచాకిరీ చేయాలి.

కామందు ఏ మాత్రం పట్టించుకోని, ఏనాడూ ఎవరూ దుక్కిదున్నని బంజరు భూమిని కేవలం తన రెక్కల కష్టంతో బంగారు భూమిగా మార్చాడు. అది కాస్తా చేజారిపోతోంది. అంతేగాదు, ఎప్పటికీ బయట పడలేని విధంగా బానిసతనపు సంకెళ్ళు అతడ్ని గట్టిగా బంధిస్తాయి. ఎవరో గుండెల్ని పిండేస్తున్నట్టు తీవ్ర వేదన, ఒళ్ళంతా తేళ్ళు కుడుతున్నట్టు సలపరం. "దేవుడా! మమ్మల్నెందుకు పుట్టించావు? కనీసం జంతువుగా పుట్టించినా, అంటరానితనం అంటకుండా బతికేవాళ్ళం కదా!" అనుకొంటూ వెక్కి వెక్కి ఏడ్చాడు. ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లి మూర్ఛిల్లాడు.

(ఇంకావుంది)

అమ్మను అడగాలని ఉంది

అడిగోపుల వెంకటరత్నమ్

వందేమాతరం
వందేమాతరమంటూ
భారతావని బాటసారి నయ్యాను
ఎక్కడ దాగావు తల్లి
ఎందెందు వెతికినా కానరావు!
జలాలకేం సుజలాలు
ఆంక్షలు కక్షలు కరిగి
కలుషితమయ్యాయి
అవినీతి జీర్ణించుకున్న
ఆనకట్టలు తెగి
జనాశ్రయాల్ని ముంచుతూ
జలాశయాలు!
ఫలాలకేం సుఫలాలు
పంటకు ధర ముట్టకో
రైతుకు రిక్త హస్తాలు
దళారికి హస్తగతమై
నల్లబజారు వ్యాపారాలు!
మలయజ శీతలానికేం

మనోల్లాసం కలిగిస్తూవుంది
మధ్య మధ్య విషవాయువులు చిమ్మి
ఇంటింటా మరణమృదంగాలు!
సస్యశ్యామలానికేం
సౌభాగ్యవతిగా వుంది
కల్తీమందులు, ఎరువులు
చిదిమినా వదలని చీడలు
సుహసనానికి కొదవేం లేదు
చిరునవ్వులు విషం చింది
చురకత్తులై హత్యలు
సుమధుర భాషణకేం
సుమనోహరంగా సాగుతూంది
మాట అమృతం వొలికిస్తూ
చేత వెన్నుపోటు పొడుస్తూంది!
వందేమాతరం
వందేమాతరమంటూ
కనిపిస్తే కాళ్లు కడిగి
అమ్మను అడగాలనివుంది!

★

శ్రీశ్రీ

-సిహెచ్ మధు

మాయింట్లో తెల్లవారగానే ఉదయించేది
శ్రీశ్రీ యే
సూర్యునికంటే ముందు శ్రీశ్రీయే ఉదయిస్తాడు
సూర్యుడు పడమట కొండలలో అస్తమిస్తున్నాడు
కానీ
శ్రీశ్రీ అస్తమయం లేదేమిటీ?
ఆయనకు అస్తమయం లేదు
ఆయనకు ఓ దిక్కు లేదు
అన్ని దిక్కులు ఆయనవే
గుండెల్లో నిద్రపోయి
కొండలో జెండా ఎగరేసేది శ్రీశ్రీ
కన్నుల్లో అగ్నిని రగిలించి
వెన్నెల్లో విప్లవ గీతం పాడేది శ్రీశ్రీ
మార్గం శ్రీశ్రీ
యుగం శ్రీశ్రీ
నాకు ఆయుధం శ్రీశ్రీ
ఓ చీకటి రాత్రి
శ్రీశ్రీ వెలుగులా వస్తాడు
సాహిత్యంలో దారి తప్పినపుడు
శ్రీశ్రీ యుగకర్తలా ముందునిలుస్తాడు
నా ఆలోచన శ్రీశ్రీ
నా ఆచరణ శ్రీశ్రీ

★

కొత్త పుస్తకాలు

సీమ సమస్యలు- సిఎంపై ప్రశంసలు



సీమ గుండెచప్పుడు
కరువు సీమ సమాలోచన
ఇమామ్
వెల : 150/-, పేజీలు : 313,
ప్రతులకు : ఇమామ్, ఎడిటర్, కదలిక ప్రచురణలు, ఎర్రనేలకొట్టాలు, ఆర్.సి. నగర్, అనంతపురం.
మరియు విశాలాంధ్ర బుక్‌హౌస్.

అనంతపురంలో రాజకీయ సాహిత్య వర్గాలకు 'కదలిక' ఇమామ్‌గా పరిచితుడైన ఆ పత్రిక సంపాదకుడు ఇమామ్ తీసుకొచ్చిన రెండు పుస్తకాలివి. రాయలసీమ వెనకబాటు, నదీ జలాల పంపిణీ ఈ రెంటికీ నేపథ్యం.

దేశంలోనూ, రాష్ట్రంలోనూ కూడా నదీజలాల వినియోగం నత్త నడక నడుస్తున్నది. నీటి పారుదల ప్రాజెక్టులు దశాబ్దాల తరబడి ఆలస్యం కావడంతో ఖర్చు వూహాతీతంగా పెరిగిపోయింది. ఆ విధంగా అవి ఆచరణ రూపం దాల్చడం ప్రశ్నార్థకమైంది. ఇందులోకూడా ప్రాంతాల మధ్య తేడాలు. బ్రిటిష్ వారి హయాంలోనే గణనీయమైన రూపం తీసుకున్న నీటిపారుదల వ్యవస్థ వున్నవి ఒక కోవకు చెందితే ... అప్పుడు ఆ వసతి పొందలేకపోయినవి మరో కోవకు చెందుతాయి. మన రాష్ట్రంలోనే చూస్తే కాటన్ పుణ్యాన కృష్ణా గోదావరి ప్రాజెక్టులు పూర్తయి అక్కడి ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేశాయి. రాయలసీమలో కర్నూలు, కడప కాలువ వంటివి వున్నా ఆ దశలో అభివృద్ధి చాలా పరిమితం. ఇక నైజాం నీటి పారుదలపై శ్రద్ధ పెట్టింది పూజ్యం. రాష్ట్రావతరణ తర్వాత కూడా అసమతుల్యత కొనసాగుతూ అనేక ఉద్రిక్తతలకు అవాంఛనీయ రాజకీయాలకు కారణమైంది. ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించి ఈ అంతరాలను తొలగించే బదులు తాత్కాలిక దృష్టితో వ్యవహరించడం వల్ల సమస్య సంక్లిష్టమైంది. పాలక వర్గ పార్టీలు తమ రాజకీయ అవసరాలను బట్టి తప్ప దీర్ఘకాలిక విశాల ప్రయోజనాలను బట్టి మాట్లాడ్డం అరుదు. ఈ వైఖరి రాయలసీమ ప్రాంతానికి కూడా నష్టం చేసింది. ఉదాహరణకు ఎన్టీఆర్ హయాంలో తెలుగుగంగ పథకం వచ్చినపుడు నికర జలాలా? మిగులు జలాలా? అన్న వివాదంతోనే సరిపోయింది. అప్పట్లో దానికి వైఎస్ నాయకత్వం వహించారు కూడా. ఈ సందర్భాలన్నిటిలోనూ భాగస్వామిగా వున్న ఇమామ్ తన కదలిక పత్రికలో రాసిన వ్యాసాల సంకలనం 'కోటి గొంతుల ఆక్రందన' అన్న పుస్తకం. ఇప్పటికీ శ్రీశైలం నుంచి వరద నీరూ, మిగులు నీరే శరణ్యమా అంటూ ఈ పుస్తకానికి రాసిన ముందు మాటలో కూడా సింగమనేని నారాయణ ప్రశ్నించడం చూస్తాం. పోతిరెడ్డిపాడు లాంటి ప్రాజెక్టులపై వివాదాలలో నిజానిజాలేమిటని కూడా ఆయన అడిగారు. దీనివల్ల రాయలసీమలోని అన్ని జిల్లాలకూ మేలు జరుగుతుందా లేక కడప ఒక్కదానికేనా అన్న ప్రశ్నలూ వున్నాయి. అయితే అలాంటి మినహాయింపులేమీ లేకుండా వైఎస్ రాజశేఖరరెడ్డి విధానాలను ఇమామ్ ఎంతగానో ప్రశంసించారు. జలయజ్ఞం ప్రచార లెక్కలలో చాలా భాగం యథాతథంగా పొందుపర్చారు. వైఎస్‌ను కీర్తించే క్రమంలో ఇతర పార్టీలపైన విమర్శలు గుప్పించారు. వామపక్షాలపైన పదే పదే వ్యాఖ్యానాలు చేశారు. 'కోటిగొంతుల ఆక్రందన' అన్న శీర్షికకు వైఎస్‌పై ప్రశంసల జల్లుకు ఏ సంబంధం కనిపించదు. అన్నట్టు పుస్తకాన్ని అంకితం ఇచ్చింది కూడా వైఎస్‌కే.

'సీమ గుండె చప్పుడు' అన్న రెండవ పుస్తకం పెద్దది. ఎ4 సైజులో 300 పేజీలున్న ఈ పుస్తకంలో రాయలసీమకు రాష్ట్రావతరణకు సంబంధించిన ఒప్పందాలతో సహా నదీజలాల చర్చలను కూడా పునర్ముద్రించారు. అయితే ఇవి వేర్వేరు రచయితలు రాసినవి.80లలో ఎన్టీఆర్ రెండవసారి అధికారంలోకి వచ్చాక ఆయనకు వ్యతిరేకంగా వైఎస్ సూత్రధారిగా సాగిన సీమ ప్రధాన ఆందోళనకు సమాచార సామగ్రి అందించిన భూమన్, ఎం.వి.రమణారెడ్డి, మా సీమ రాజగోపాలరెడ్డి, ఇమామ్, అలాగే వై.వి, మల్లారెడ్డి వంటి వారితో పాటు వివిధ పార్టీల నాయకులు రాసిన వ్యాసాలు, విధాన ప్రకటనలు కూడా ఇందులో పొందుపర్చబడ్డాయి. ప్రత్యేకించి సుందరయ్య నదీజలాలపై ప్రకటించిన వైఖరిని ప్రశంసాత్మకంగా ప్రచురించారు. అయితే పై ఆందోళనల నేపథ్యంలో సిపిఎం రాయలసీమ ప్రాజెక్టులపై సమస్యలపై ప్రత్యేకంగా ఒక చిన్న పుస్తకం ప్రచురించింది. వైఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వచ్చిన వివాదాల తర్వాత కూడా తన వైఖరిని ప్రకటించింది.కాని ఆయన వాటిని పొందుపర్చలేదు. పైగా వై.ఎస్ విధానాలను రాఘవులు తదితరులు విమర్శించడం పొరబాటన్నట్టు అనేక వ్యాఖ్యానాలు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించిన వివరాలను, నోట్సును కూడా కూలంకషంగా వివరించారు. ఇవన్నీ లోతుగా చూడవలసినవే. ఈ ప్రభుత్వ విధానాలు అత్యుత్తమంగా వున్నాయనుకుంటే గుండె చప్పుడు విన్న వైఎస్ అని రెండో పుస్తకానికి కూడా పేరు సరిపోయేది. ఇది కూడా ఆయనకే అంకితం. వందల ఏళ్ల వెనకబాటుకు గురైన రాయలసీమ లేదా మరే ఇతర ప్రాంతమైనా సరే మంత్రించినట్టు బాగుపరిచేస్తున్నారన్న భావన వాస్తవానికి నిలవదని తెలుసుకోవడం అవసరం



కోటిగొంతుకల ఆక్రందన
సీమకరువు - పరిష్కారాలు
ఇమామ్
వెల : 90/-, పేజీలు : 222,
ప్రతులకు : ఇమామ్, ఎడిటర్, కదలిక ప్రచురణలు, ఎర్రనేలకొట్టాలు, ఆర్.సి. నగర్, అనంతపురం.
మరియు విశాలాంధ్ర బుక్‌హౌస్.

- పీపీ

స్వీకారం



జీవననాదం
కృష్ణానంద, కళాప్రపూర్ణ
డా॥ పోతుకూచి సాంబశివరావు
వెల : 100/-, పేజీలు : 68,
ప్రతులకు : విశ్వసాహితి, సికింద్రాబాద్-80.

చిన్నారి చిత్రకారులు

ఎ.జ్యోతి,
7వ తరగతి,
జెడ్.పి.జి.ఎస్.స్కూల్,
మణుగూరు, ఖమ్మం.

వి. ప్రశాంత్ కుమార్,
8వ తరగతి,
జెడ్.పి.హెచ్.స్కూల్,
బాలెంల.



కె. దేవరాజు,
9వ తరగతి,
ఎ.పి.ఎస్.
డబ్ల్యు.ఆర్.ఎస్.
కరీంనగర్.

బి. వెంకటరెడ్డి,
10వ తరగతి, ప్రగతి
విద్యానికేతన్,
కోదాడ.

మీరు వేసిన బొమ్మలు పంపాల్సిన చిరునామా:
చిన్నారి చిత్రకారులు, ప్రజాశక్తి, ఆజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా,
హైదరాబాద్.

మేకలు ఎన్ని?

పిల్లలూ... కిందున్న బాక్సులో + గుర్తులున్న ప్రతిచోట ఆకుపచ్చ రంగు, • గుర్తు ఉన్న ప్రదేశంలో నలుపు రంగు వేసి చూడండి. మీకు కొన్ని మేకలు కనిపిస్తాయి. అవి ఎన్నో చెప్పాలి మీరు.







అవేంటో...

పిడుగులూ... పైన కొన్ని బొమ్మలున్నాయి కదా. వాటి దగ్గరే వాటిపేర్లు కూడా రాసివున్నాయి. అయితే వాటి స్పెల్లింగ్ పూర్తిగా లేకుండా కొంత మాత్రమే వున్నాయి కదా. రాయకుండా ఉన్న మిగతా అక్షరాలన్నింటిని కలిపితే ఒక కొత్త పదం వస్తుంది. మరి అవేంటో రాసేస్తారా!

ఏదై వుంటుందో...



నేస్తాలూ! చూశారుగా! కోడిగుడ్డులోంచి చిన్నారి కోడిపిల్ల ఎలా బయటకు వస్తోందో! అయితే కోడిగుడ్డులో పగిలిన ముక్క ఏదో మీరు చెప్పాలి. కిందున్న నాలుగు ముక్కల్లో ఒకటి సరిగ్గా దానికి సరిపోతుంది. చెప్పండి చూద్దాం.



దేనికేది?

నేస్తాలూ... నాలుగు రకాల చేపలున్నాయి. కానీ ఒక్కొక్క చేపని మూడు ముక్కలుగా చేశారు. ఇప్పుడు మీరేం చేయాలంటే ప్రతి చేపలోని మూడు ముక్కలను కరెక్ట్‌గా అతికించేయాలి. ఎలా అంటే D+H+C ముక్కలను కలిపారనుకోండి. ఒక చేప తయారవుతుంది. అలా మిగిలిన మూడు చేపలను అతికించేస్తారుగా.



ఏదబ్బా...!

హాయ్ పిడుగులూ! కిందున్న ఏలియన్‌కి తను ఎక్కాల్సి వాహనం ఏదో తెలియడం లేదట. సాయం చేస్తే ఎంచక్కా అందులో వెళ్లిపోతానంటోంది. మరి మీరు సాయం చేస్తారా?



అతికించేద్దాం

నేస్తాలూ... బాతు బొమ్మని చూడండి ఎలా ముక్కలు ముక్కలుగా చేసి పడేశారో. వీటన్నింటిని జాగ్రత్తగా అతికించేసి మళ్లీ బాతుని తయారు చేసేద్దామా.





జవాబులు

అతికించేద్దాం..



అవేంటో: pelican, chocolate

ఏదై వుంటుందో...: B

దేనికేది?...



ర్యాగింగ్ వద్దు బాస్!

కోటి ఆశల కలలు
'కళ్ల'లో నింపుకుని,
రంగురంగుల
'హరివిల్లు'ల్లా
'బెదురుకన్నుల లేడి పిల్ల'ల్లా
అచ్చం ఒకప్పటి 'నీ'
రూపంలా విజ్ఞాన
సౌధంలో అడుగుపెడితే,
వారిని స్వాగతిస్తూ, స్నేహ
హస్తాన్ని కదా నీవు
అందించాలి. కానీ మన
సంస్కృతి కాని 'ర్యాగింగ్'కు
బానిసలై, శాడిజాన్ని జత
చేర్చుకుని, ఆ లేత పాదాల
కింద 'ముళ్లు' పరవడం
అవమానంతో
దహించుకు పోయేలా
చేయడం, ఇది నీకిప్పుడు
ఆనందాన్నే కలిగించి
వుండొచ్చు. కానీ, నీ ఈ
పైశాచిక క్రీడకు 'మూల్యం'
ఎంతో తెలుసా...?
అందుకే ర్యాగింగ్
వద్దు బాస్.

- సీపీఎస్

"ఆరాత్రి హాస్టల్ గదిలో ఉన్నాను. ఐదుగురు బృందంగా వచ్చి తలుపు తట్టారు. వారంతా నా సీనియర్లు. మూడువేల రూపాయలు ఇవ్వమని బలవంతం చేశారు. నాదగ్గర లేవన్నాను. వాళ్లు నామాట వినిపించుకోలేదు. కోపంతో ఊగిపోయారు. వాళ్లు వేసుకున్న బూట్లను నాకమని హెచ్చరించారు. నేను అలా వంగానో లేదో... పిడికిళ్లు బిగించి ఇష్టమొచ్చినట్టు కొట్టారు. చేతికందిన వస్తువును తీసుకుని విచక్షణారహితంగా నా శరీరంపై ప్రయోగించారు. చివరికి మెట్లమీద నుండి కిందకి తోశారు. అదృష్టవశాత్తు బతికి బయటపడ్డాను" -

కోయంబత్తూరులోని పి.ఎఫ్.జి కళాశాల మొదటి సంవత్సరం మేనేజ్‌మెంట్ విద్యార్థి అఖిల్ అనుభవమిది. కళాశాలల్లో ర్యాగింగ్ వికృతానికి సజీవసాక్ష్యమిది.

వెన్నెముకకు తీవ్ర గాయాలై, కంటిచూపు పాక్షికంగా కోల్పోయిన అఖిల్ కొన్ని నెలల పాటు ఆస్పత్రిలో జీవన్మరణ పోరాటం చేశాడు.

★★★

అమీన్ కచ్రూ హిమాచల్ ప్రదేశ్‌లోని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మెడికల్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థి. ఈ ఏడాది మార్చిలో నలుగురు సీనియర్ విద్యార్థుల హింసాత్మక చర్యల వల్ల మృత్యువాత పడ్డాడు.

★★★

హాస్టల్ గదిలో జుగుప్సాకరంగా వ్యవహరించమనడంతో బాపట్ల వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి ఒడికట్టింది. ఈ సంఘటనలను సుమోటో గా స్వీకరించిన సుప్రీం కోర్టు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసు జారీ చేయటమే కాక, ర్యాగింగ్ భూతాన్ని తరిమి వేయడానికి చేపట్టవలసిన తక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం అన్ని రాష్ట్రాల్లోనూ కదలిక ప్రారంభమైంది. వీటి గురించి చర్చించుకునే ముందు ర్యాగింగ్ పర్యవసనాలపై మాట్లాడుకోవడం సందర్భోచితంగా ఉంటుంది.

ర్యాగింగ్ హబ్‌గా దక్షిణ భారతదేశం

ప్రపంచవ్యాప్తంగా ర్యాగింగ్ కోరలున్నా, దక్షిణ ఆసియాలోనే అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. గ్రీసు ఒలంపిక్స్ ప్రారంభమైనప్పుడు ఎనిమిదో సెంచరీ ఎ.డిలో ర్యాగింగ్ మొగ్గ తొడిగిందని చరిత్రకారులు చెబుతున్నారు. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో ఆర్మీ క్యాంపుల్లో ఇది కొత్త పుంతలు తొక్కింది. 20వ శతాబ్దం వచ్చేసరికి పశ్చిమ దేశాల్లో హింసరూపం తీసుకుంది. బ్రిటీష్ ప్రభుత్వ పాలనలో విదేశాల నుండి ఈ సంస్కృతి మన దేశంలోకి ప్రవేశించింది. ఆర్మీ క్యాంపుల్లోనూ వేర్వేరు రూపాల్లో దీన్ని అవలంబించేవారు. 1970వ సంవత్సరం వరకు పరిస్థితి సాధారణంగా ఉన్నా 1980 తర్వాత మీడియా విస్తరణతో ర్యాగింగ్ పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెరిగింది. సినిమాల్లో ఆడపిల్లల్ని ఆటపట్టించే దృశ్యాలు, మగవాళ్లని ధీరోదాత్తులుగా చూపేవి. మగపిల్లలు సహజంగానే దీనికి ఆకర్షితులయ్యేవారు. కొత్తగా కళాశాలల్లో చేరి వేధింపులకు గురైనవారు మరుసటి సంవత్సరం అంతకంటే తీవ్రంగా ర్యాగింగ్‌కు పాల్పడడం పరిపాటిగా మారింది. విస్తృతంగా ప్రయివేటు ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలు ప్రారంభం కావడంతో ఇది మరింత దారి తప్పింది. ముఖ్యంగా దక్షిణ భారతదేశం 'ర్యాగింగ్ హబ్' గా పేరుగాంచింది.

వికృత చేష్టల వెనుక...

ఇతరులను హింసించి ఆనందించే వ్యక్తిత్వాన్ని ఓ

రకంగా మానసిక దౌర్బల్యంగా చెప్పాలి. చిన్నతనం నుంచి తల్లిదండ్రుల ప్రేమాభిమానాలు, చుట్టుపక్కల వారి ఆదరణ పొందని వ్యక్తులే తమ ఆధిక్యాన్ని చాటుకోడానికి ఇటువంటి వికృత చేష్టలకు పాల్పడతారనే అభిప్రాయం ఉంది. అన్ని సందర్భాల్లోనూ ఇది నిజం కాకపోవచ్చు. సహచర బృందం నుండి అందే ప్రోత్సాహం, ఆ వయసులో సహజంగా ఉండే దుందుడుకుతనం వల్ల వచ్చే 'మాస్ హిస్టీరియా' విద్యార్థులు రెచ్చిపోవడానికి కారణమౌతోంది. మిగిలిన వారికంటే తాము తక్కువ కాదని నిరూపించుకోవడానికి కొందరు విజృంభిస్తున్నారు. సరదా కాస్తా శృతి మించి ఉన్మాదంగా మారుతోంది. హింసకు ప్రేరేపిస్తోంది.

సీనియర్లు, జూనియర్ల నడుమ స్నేహపూరిత వాతావరణం ఏర్పడేందుకు తగిన పరిస్థితులను కల్పించడమే దీని వెనుక ఉద్దేశ్యమని చాలా మంది చెప్పుకొంటున్నా, శృతిమించిన ఆగడాలతో విద్యార్థులు కళాశాల పేరు చెబితేనే వణికిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కొందరు శాశ్వతంగా అంగవైకల్యానికి గురి కావడమో, విద్యాసంవత్సరాన్ని కోల్పోయి కెరీర్‌కు దూరమవడమో జరుగుతోంది.

ర్యాగింగ్‌లో భాగంగా దృఢమైన వస్తువులతో చితకబాదటం, ప్రమాద భరితమైన పనులు చేయమని బెదిరించడం, దుస్తులు తొలగించమనడం వంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అసహజ లైంగిక క్రియలకు పాల్పడమని సూచించడం వంటి జుగుప్సాకర పద్ధతులు చోటు చేసుకుంటున్నాయి. వీటివల్ల బాధితులకు మానసిక వేదన (మెంటల్ ఏగోనీ) అధికమౌతుంది. విపరీతమైన భయం, మానసిక అలజడితో ఆత్మహత్యలకు ప్రయత్నిస్తున్నారు. కొందరు పిచ్చివారైపోతున్నారు. వెనకబడిన ప్రాంతాలు, గ్రామాల నుండి వచ్చిన వారు ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని అంచనా.

అనేక సందర్భాల్లో ర్యాగింగ్ కేసులు వెలుగులోకి రావడం లేదు. ఒక స్వచ్ఛంద సంస్థ అంచనా ప్రకారం ర్యాగింగ్ వల్ల ఏటా పది మంది మృత్యువాత పడుతున్నారు. వందలాది మంది తీవ్రంగా గాయపడడం లేదా మనోవ్యాధులకు గురికావడం సంభవిస్తోంది. ర్యాగింగ్ పైన చైతన్యానికి ఎన్నో స్వచ్ఛంద సంస్థలు పని చేస్తున్నాయి. చట్ట ప్రకారం రిజిస్టరైన 'సేవ్' సంస్థ(సొసైటీ ఎగెనెస్ట్ వయొలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్) ఈ అంశంలో చెప్పుకోదగ్గ కృషి చేసింది. అక్టోబర్ 11న 'యాంటీ ర్యాగింగ్ డే' గా పరిగణిస్తున్నారు.

ర్యాగింగ్ నిరోధక చట్టం

1997లో తమిళనాడు రాష్ట్రం మొట్టమొదటి సారిగా ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా చట్టం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోనూ అదే ఏడాది ఇది అమల్లోకి వచ్చింది. ఈ చట్ట ప్రకారం ర్యాగింగ్‌కు పాల్పడే వారిని విద్యా సంస్థ నుంచి బయటకు పంపేయవచ్చు. ఆరునెలల జైలు శిక్ష, మరే విద్యా సంస్థలోనూ చేరకుండా నిషేధం విధించవచ్చు. ర్యాగింగ్‌కు పాల్పడినవారి ఫలితాలు నిలిపివేయడం, స్కాలర్‌షిప్పులు, ట్రావెల్ కన్సెషన్ లాంటి సౌలభ్యాలను దూరం చేయడం, కళాశాలల్లో నిర్వహించే వివిధ పోటీల్లో పాల్గొనకుండా నియంత్రించడం వంటి చర్యలను సూచించింది. ర్యాగింగ్‌కు విధించే శిక్షలేమిటో విద్యార్థులందరికీ





తెలిసేలా బ్రోచర్లు, పోస్టర్లు ముద్రించాలని సూచించింది. కళాశాల నోటీసు బోర్డులో ర్యాగింగ్‌కు పాల్పడేవారి ఫోటోలు ఉంచాలని చెప్పటమే కాదు, భవిష్యత్తు నాశనం అవుతుందన్న స్పృహ వారిలో కలిగేలా కఠిన చర్యలు చేపట్టాలని కోరింది.

క్రిమినల్ కేసులు బనాయిస్తే వీసాలు, పాస్‌పోర్టులు లభించటం కష్టమౌతుందన్న స్పృహ కలిగించాలని సూచించింది.

ఈ సూచనల్లో ఏ ఒక్కటి పాటించిన దాఖలాలు లేవు. పోస్టర్ల ప్రచారాన్ని మాత్రం అన్ని రాష్ట్రాలు నిర్వహించాయి.

సుప్రీం హెచ్చరికలు

ర్యాగింగ్ కేసులు విచారణ చేపట్టిన అపెక్స్ కోర్టు – సీబీఐ మాజీ డైరెక్టర్ రాఘవన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని ఆదేశించింది. దీని తీవ్రత దృష్ట్యా భారత శిక్షా స్మృతిలో ర్యాగింగ్‌ను ప్రత్యేకంగా చేర్చాలని రాఘవన్ కమిటీ ప్రతిపాదించింది. కేంద్రం, రాష్ట్రం, ఆయా కళాశాలల స్థాయిలో యాంటీ ర్యాగింగ్ సెల్స్ ఏర్పాటుకు, బాధితులు తమ ఆవేదనను తక్షణం పంచుకోడానికి వీలుగా టోల్‌ఫ్రీ నెంబరు సౌకర్యం కలిగించడం, ప్రాథమిక స్థాయిలో కౌన్సిలింగ్ ఏర్పాట్ల వంటివి రాఘవన్ కమిటీ ప్రతిపాదనల్లో ముఖ్యమైనవి. ఎన్.సి.ఇ.ఆర్.టి. పుస్తకాల్లో ర్యాగింగ్‌ను పాఠ్యాంశంగా చేర్చాలని సూచించింది.

మే 16, 2007లో సుప్రీంకోర్టు ర్యాగింగ్‌ను నిషేధించడమే కాదు, ర్యాగింగ్‌కు పాల్పడేవారిపైన తక్షణం ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) రూపొందించాలని ఆదేశించింది. హిమాచల్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ సంఘటనల దరిమిలా సుప్రీంకోర్టు ఈ ఏడాది ఫిబ్రవరిలో మరోమారు కఠిన ఆదేశాలు జారీ చేసింది. విద్యా సంస్థల్లో పెరిగిపోయిన మద్యపానమే ర్యాగింగ్ మహమ్మారికి కారణమని తేల్చి చెప్పి తదనుగుణమైన చర్యలను ఆదేశించింది.

అన్ని రాష్ట్రాల్లో కదలిక...

హిమాచల్ ప్రదేశ్‌లో అమీన్ కచ్రూ మరణానికి కారకులైన నలుగురు విద్యార్థులపై ... హత్య, యాంటీ ర్యాగింగ్ ఆర్డినెన్స్ చట్టాల కింద కేసులు నమోదు చేశారు. కళాశాల ప్రిన్సిపల్‌ని తొలగించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రానున్న విద్యా సంవత్సరం నుండి ర్యాగింగ్‌ను మానవ హక్కుల అంశంలో పాఠ్యాంశంగా చేర్చాలని ఆ రాష్ట్రం యోచిస్తోంది. విద్యారంగ నిపుణులందరితో చర్చించి ప్లస్-1, ప్లస్-2లలో ఒక భాగంగా చేర్చాలని ఎన్.సి.ఇ.ఆర్.టి ఇప్పటికే సూచించింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో బాపట్ల కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడిన నలుగురు విద్యార్థినులను అరెస్టు చేశారు. వారు బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సంఘటన చోటు చేసుకున్న వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్‌పై ఎటువంటి చర్య తీసుకోనందుకు ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు దీనిపై వివరాలు పంపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఉస్మానియా మెడికల్ కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడ్డారనే ఆరోపణపై 11 మంది విద్యార్థులను అరెస్టు చేసి ఆనక బెయిల్‌పై విడుదల చేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కూడా విద్యా సంస్థల్లో ర్యాగింగ్‌ను నిషేధిస్తూ ఉత్తర్వులిచ్చింది. సాధారణ దుస్తులు

ధరించిన (మఫ్టీ) పోలీసుల సహకారం తీసుకుని నిందితులను పట్టుకొంటామని, ఇందులో భాగస్వాములైన వారిని కళాశాల నుంచి పంపేస్తామని హెచ్చరించింది. మధ్య ప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఒక ఎంబీఏ విద్యార్థి ఫిర్యాదు మేరకు ర్యాగింగ్‌లో పాల్గొన్న ఐదుగురు విద్యార్థులను విద్యా సంస్థ నుంచి తొలగించారు. ఇలా అన్ని రాష్ట్రాల్లోనూ ర్యాగింగ్ విరోధంపై కొంత కదలిక వచ్చింది. కళాశాలల్లో డిటన్షన్ సెంటర్ల ఏర్పాటుకు సంసిద్ధమౌతున్నాయి.

ఇంకా ఏం చేయాలి?

ర్యాగింగ్ సంఘటన చోటు చేసుకోగానే, అది బయట ప్రపంచానికి తెలిస్తే తమ కళాశాలకు ఎక్కడ చెడ్డ పేరు వస్తుందోనని విద్యాసంస్థల యాజమాన్యాలు ఆందోళన చెందుతూ, దాచి పెట్టేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నాయి. అది కళాశాల ప్రాంగణంలోనే, హాస్టల్లోనో కాదు. ఇందులో తమ బాధ్యత లేదని తప్పుకోచూస్తున్నాయి. విద్యా సంస్థల యాజమాన్యాలు, సిబ్బందిని బాధ్యులను చేస్తే తప్ప ఈ విధానంలో మార్పు వచ్చే అవకాశం కనిపించటం లేదు. ఒకసారి ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటే అది మిగతావారికి హెచ్చరికగా మిగులుతుంది. భయంతో కొద్దిగా వెనకడుగు వేస్తారు. హాస్టల్ వార్డెన్లు రాత్రి సమయాల్లో ఆకస్మిక తనిఖీల్లాంటివి చేయాలి. కళాశాలలో చేరిన రోజునే ర్యాగింగ్‌కు పాల్పడమని అందరి దగ్గరా లేఖలు రాయించుకోవాలి. విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా సంతకాలు చేయించుకోవాలి. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే నిర్భయంగా ఫిర్యాదు చేయగల వాతావరణం కళాశాలల్లో, విద్యాసంస్థల్లో ఉండాలి. ఇందుకు సిబ్బంది దోహదం చేయాలి. అప్పుడే బాధితులు ధైర్యంగా ఫిర్యాదు చేయడానికి ముందుకొస్తారు.

కొత్త విద్యార్థులు రాగానే సీనియర్ల పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేయాలి. అందరూ సన్నిహితంగా మెలిగేలా కొన్ని క్రీడల పోటీల్లాంటివి నిర్వహించవచ్చు. అప్పుడే విద్యార్థుల్లో హింసాత్మక ప్రవృత్తికి కొంతవరకు అదుపు చేయవచ్చని మనస్తత్వవేత్తలు చెబుతున్నారు. ఫ్రెషర్లను గ్రూపులుగా విభజించి, ఒక్కో గ్రూపుకి సీనియర్‌ని నాయకునిగా నియమించాలి. ఇవన్నీ ర్యాగింగ్ విజృంభణను కొంతవరకు నియంత్రిస్తాయి. ర్యాగింగ్ బెడదతో విద్యార్థులు బెదిరిపోయి చదువు మానేస్తున్నారు. విలువైన విద్యాసంవత్సరాన్ని కోల్పోతున్నారు. ఉన్నత విద్యా రంగంలో ఒక కళాశాల నుండి వేరొక కళాశాలకు బదిలీ అయి చదువుకునే వెసులుబాటు కల్పిస్తే ఈ సమస్యను అధిగమించవచ్చు.

ర్యాగింగ్ దుష్పరిణామాలను మీడియా కూడా విస్తృత ప్రచారంలోకి తేవాలి. తమ ప్రవర్తన ఎంత హేయమైందో, అది సాటివారిని ఎంత ఇబ్బందులపాలు చేస్తుందో విద్యార్థులందరికీ అవగతమౌతుంది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యాలు అందరూ పూనుకుంటే ఈ జాడ్యాన్ని తరిమికొట్టడం అసాధ్యం కాదు.

★



మీకు తెలుసా?

ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం - ర్యాగింగ్‌కు పాల్పడే వ్యక్తులు కింద పేర్కొన్న వివిధ రకాల శిక్షలకు లోనయ్యే అవకాశముంది.

➢ ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులను బర్తరఫ్ చేయడమేకాక, నేర తీవ్రతనుబట్టి వారికి యావజ్జీవ కారాగార శిక్షను విధించడానికి సైతం అవకాశం ఉంది.

➢ విద్యా సంస్థల లోపల /బయట ర్యాగింగ్ చేసినా, అందులో పాల్గొన్నా లేక ప్రేరేపించినా, ప్రచారం చేసినా శిక్షార్హులవుతారు.

➢ ఒక విద్యార్థిని అక్రమంగా నిర్బంధించినా, గాయపరిచినా రెండేళ్ల జైలుశిక్ష లేదా అయిదువేల రూపాయల జరిమానా లేదా రెండూ విధించవచ్చు.

➢ ర్యాగింగ్ వల్ల విద్యార్థి మరణించినా లేక ఆత్మహత్యకు పాల్పడినా యావజ్జీవశిక్ష / పదేళ్ళ జైలు శిక్షతో పాటు యాభైవేల రూపాయల వరకు జరిమానా విధించవచ్చు.

➢ ర్యాగింగ్ నేరం రుజువై, కొంతకాలం శిక్ష అనుభవిస్తే విద్యాసంస్థ నుంచి బర్తరఫ్ చేయాలి. శిక్ష ఆరునెలలు దాటినట్లయితే ఆ విద్యార్థిని తిరిగి ఎక్కడా చేర్చుకోరాదు.

➢ ర్యాగింగ్ జరిగినట్లు ఫిర్యాదు వస్తే - పరిశీలించి, ప్రాథమిక ఆధారాలున్నట్లయితే ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థిని సస్పెండ్ చేయాలి.

➢ ర్యాగింగ్ జరిగినపుడు - సంబంధిత విద్యాసంస్థ అధికారులు ఏ కారణంగా అయినా చర్య తీసుకోకపోయినా, ఆ అపరాధాన్ని ప్రేరేపించినట్లు భావించినా వారు కూడా శిక్షార్హులవుతారు.

➢ ర్యాగింగ్ పేరిట విద్యార్థిని వేధించినా, ఇబ్బంది పెట్టినా, చిన్నబుచ్చుకునేలా చేసినా వారికి 6 నెలలు జైలుశిక్ష లేదా వెయ్యి రూపాయల జరిమానా లేదా రెండూ విధించవచ్చు.

➢ ఒక విద్యార్థికి తీవ్రమైన దెబ్బలు తగిలినా, అపహరించినా, బలవంతంగా ఎత్తుకుపోయినా, అత్యాచారం లేదా అసహజ నేరాలకు పాల్పడినా, ఐదేళ్ళ జైలు శిక్షతోపాటు, పదివేల రూపాయల జరిమానా కూడా విధించవచ్చు.

➢ ఒక విద్యార్థిపై దౌర్జన్యం చేసినా, బలప్రయోగం కావించినా ఏడాదిపాటు జైలుశిక్ష లేదా రెండువేల జరిమానా, లేదా రెంటినీ విధించవచ్చు.

క్రైమ్ కథ

తినమరిగిన తోడేలు

- యర్నాగుల సుధాకరరావు

"**నీ**వు ఒక హత్యకేసు దర్యాప్తు చేయాల్సి ఉంది.ఇంతవరకు మహిళా పోలీస్‌స్టేషన్‌లో నీవు ఏదో ఉన్నావంటే ఉన్నావు. డిపార్టుమెంటుకు నీనుంచి ఒరిగిందేంలేదు. సరే, సత్రంవీధిలో రోడ్డుమీద ఒక యాచకుడ్ని చంపేశారు. నీవు దర్యాప్తు చేయడమేకాదు వేగంగా కేసు తేల్చేసి ఫైలు నాముందుపెట్టాలి" ఆదేశించాడు పైఅధికారి.

ఇన్‌స్పెక్టర్ కీర్తిక బయటికి వస్తుంటే సన్నగా నవ్వులు చెవులకు తాకుతుంటే ఎందుకో ఆమెకు ఒళ్లంతా కంపరంవేసింది. హత్యకేసు అంటే మొన్నామధ్య జరిగిన ఉద్యోగిహత్య. అతడి ఇల్లుదోపిడి వంటి కేసులు దర్యాప్తుచేస్తే రేపు క్రయిమ్‌మీటింగ్‌లో ఉన్నతాధికారుల ముందు తను పరిశోధించిన వైనం గర్వంగా చెప్పుకోవచ్చు.ఒక యాచకుడు పిడికెడు అన్నంకోసం మరో యాచకుడ్ని పొడిచి పారిపోయి ఉంటాడు. వాడికోసం ఎక్కడని వెతకను" అని తల విదిలించుకుంటూనే వ్యాన్ ఎక్కి స్పాట్‌కు వెళ్లింది.అక్కడ ఎవరిని అడిగినా అడుక్కు తినేవాళ్ల గురించి మాకేం తెలుస్తుందమ్మా. ఏ ట్రయిన్‌లోనో దిగి నాలుగు ఇళ్లల్లో అడుక్కుంటారు. ఇంత తిని ఈచెట్టుకింద నివాసం ఉంటారు. ఎప్పుడో ఏదో గలాట వస్తే కొట్టుకుంటారు. చంపేసి పోతుంటారు. అంతకుమించి తెలియదమ్మా! జనాభా లెక్కల్లో లేనివారు" అని నీరసంగా చెప్పారు.

చేసేదేంలేక వ్యాన్ ఎక్కేసింది. శవం మార్చురీలో ఉన్నందున అక్కడికి వెళ్లి శవాన్ని చూసింది. శవంమీద దొరికిన వస్తువులు చిల్లర, చిప్ప తప్పితే ఏమీలేవు. ఇంటికి వెళ్లిపోయి తనగదిలో కూర్చుని తలపట్టుకుని విచారంతో నొసలు నొక్కుకుంది. కావాలనే తనను ఈచెత్తహత్య దర్యాప్తుకు వేశారు. నిజమే జనాభాలెక్కల్లో లేనివారికోసం దర్యాప్తా? అనుకుంది. అంతలోనే భర్తవస్తే చెప్పి ఏడుపుముఖం పెట్టుకుంది.ఆమె దర్యాప్తు గురించి విన్నంతనే అతడు పడిపడి నవ్వాడు.కీర్తికకు ఉక్రోషం వచ్చింది.

"ఎదుటివారు బాధపడుతుంటే నవ్వు ఎలా వస్తుందో? కాస్తయినా మానవత్వం చూపండి ప్లీజ్" అని హీనంగా అరిచి అక్కణ్నించి పక్కగదిలో సిస్టమ్‌ముందు కూర్చుని నెట్ ఓపెన్‌చేసింది. పలుజిల్లాల్లో క్రయిమ్ గురించి సరదాగా చూస్తు మనస్సు మరోవైపు మళ్లించాలనుకుంది.ఆమె కు భర్తనవ్వుతుంటే మరింతగా యాచకునిహత్య దర్యాప్తుపై అసహ్యం పుట్టుకొచ్చింది. ఏదో రోగం అనిచెప్పి సెలవు పెట్టుకుని దర్యాప్తుకు గుడ్‌బై చెప్పాలనుకుంటునే మౌస్‌తో చకచకా పత్రికలలో క్రయిమ్‌న్యూస్ ఐటమ్సు చూడసాగింది.చూస్తున్నా ఆమె మనస్సు ఎక్కడా నిలవడంలేదు.

అప్పటికే వెనుకనుంచి వచ్చినభర్త "హలో కీర్తిక! ఇకనుంచి ఒకపని చేయాలనుకుంటున్నాను. ఊళ్లోకి కొత్త యాచకులు వస్తేవారిని మన డిజిటల్‌లో ఫోటోలు తీసి నీకు సాయపడదామనుకుంటున్నా"

"ప్లీజ్ నన్ను రెచ్చగొట్టొద్దు. మీపని చూసుకోండి" నెట్‌వైపు చూస్తునే బదులిచ్చింది. మళ్లీ పడిపడి నవ్వి అక్కణ్నించి వెళ్లిపోయాడు.

నెట్‌లో ఒక మిస్సింగ్ కేసులో ఫోటో మీద ఆమె చూపు నిలిచింది. క్లోజప్‌లో జూమ్‌ఇన్ చేసి చూసింది.మూడుజిల్లాల అవతల మిస్సింగ్‌కేసు ఫోటోమీద చూపు నిలిపింది.వివరాలు చదివింది.వెంటనే అక్కడి పోలీసులను సెల్‌లో పలకరించింది. "సార్ మిస్సింగ్‌లో ఉన్న శామ్యూల్‌దాస్ మీకు దొరికాడా?అతడికి ఏమైనా ఆస్తులున్నాయా?ఎన్నాళ్లక్రితం తప్పిపోయాడు"

అక్కడ పోలీసులు మరిన్ని వివరాలు అందించారు.వారితో మాట్లాడుతూనే నెట్‌లో ఫోటోని పదేపదే చూసి తనవద్ద ఉన్న హత్యకు గురైన యాచకుని ఫోటో ఒకటి వారికి నెట్‌ద్వారా పంపింది.

ఆవెంటనే పైఅధికారికి ఫోన్‌లో చెప్పింది."సార్ యాచకుని గురించి వివరాలు వచ్చాయి. ఎవరు హత్యచేసి విశిరేసింది తెలుసుకున్నాను సార్!" అని చెప్పి ఆయన స్పందనకోసం చెవులు రిక్కించింది.

ఆ అధికారి నవ్వుతూ "సరేలేమ్మా ఆవివరాలు నీవద్దనే అట్టిపెట్టుకో. అడిగినపుడు ఇవ్వొచ్చు. ఏదో నీకు దర్యాప్తుకు ఆదేశించాను కనుక ఈవంకతో పదిరోజులు నీస్వంత పనులు చేసుకో! నిన్నెందుకు దర్యాప్తుకు వేసానో తెలుసా? నీదోస్తు మహిళాజడ్జిగారు నీకు సెలవు లీయడం లేదని నన్నడిగారు. మరి తప్పదని ఈహత్య దర్యాప్తుకు వేశాను. వాస్తవానికి ఇలాంటి హత్యలను అక్కడే దర్యాప్తు చేసి చేతులు దులుపుకుంటాం."

కీర్తిక మనస్సు కుదుటపడింది. వెంటనే "సార్ మీరెందుకు వేసినా నాకు అప్పగించిన కేసు యాచకుని రూపంలో హతుడైన శేర్ సార్!"

"వ్వాట్ శేర్ చంపబడ్డాడా! అతడికి యాచకునిలా మేకప్‌చేసి శవాన్ని పడేసి వెళ్లిపోయారా?"

"రేపు మీకు పూర్తి వివరాలు అందిస్తాను సార్!" చెప్పి ఫోన్ పెట్టేసింది.

ఆమరుసటి రోజు దూరప్రాంతపు పోలీసులు వారితోబాటు శామ్యూల్‌దాస్ బంధువులు వచ్చారు. వారు మార్చురీలో ఉన్న శవాన్ని చూసిన వెంటనే శామ్యూల్ అని గుర్తుపట్టారు.కేవలం ఆస్తుల కోసమే ఈహత్య జరిగింది. తనకంటూ ఎవరూ లేని శామ్యూల్ తన ఆస్తులను బంధువులకు రాయాలనుకున్నాడు. వ్యాపారాలు చేసేందుకు అన్ని రకాల హక్కులు జోసఫ్‌కు ఇచ్చాడు. అతడు వ్యాపారానికి డబ్బు అవసరం అని ఉన్న ఆస్తులపై విపరీతంగా అప్పులు చేస్తున్నందున నిలదీసిన శామ్యూల్‌దాస్‌ను కిడ్నాప్ చేసి ఇలా ఇంతదూరం తెచ్చి యాచకునిగా వేషం వేసి చంపిపడేశాడు. తనచేతికి మట్టి అంటకుండా జాగ్రత్త పడ్డాడు" అని బంధువులు భోరుమన్నారు.

వచ్చిన పోలీసులు ఫోన్‌లో అవతల అధికారులకు చెప్పి "సార్! వెంటనే జోసఫ్‌ను అదుపులోకి తీసుకుని ఇంటరాగేట్ చేయాలి. అతడే డబ్బుకోసం చంపేశాడని అనుమానంగా ఉంది సార్. మిస్ అయిన శామ్యూల్ నడిరోడ్డు మీద యాచకుడి వేషంలో చంపబడ్డాడు" అన్నారు.

మూడోరోజు జోసఫ్‌ను వేరే వ్యాన్‌లో పోలీసులు తీసుకుని వచ్చారు. అతడికి సహకరించిన మరిముగ్గురు కిరాయి గూండాలను కూడా పోలీ సులు తెచ్చారు.వారు చేసిన హత్యను విపులంగా చెప్పారు.కీర్తిక రికార్డు చేసింది.ఆమెకు కేసు అప్పగించిన అధికారి అవాక్కయ్యాడు.

"ఇదేదో యాచకుని హత్య. కాలదోషం పట్టిపోతుంది అనుకుంటే నీవు ఏకంగా పెద్దవర్తకుని హత్య అదీ డబ్బుకోసం తినమరిగిన వాడే అతడి బంధువు జోసఫ్ చేశాడని నిరూపించావు.నిన్ను అభినందించకుండా ఉండలేకపోతున్నాను" అని ఆమెను అభినందించాడు. మీడియాలో ఆమె దర్యాప్తు గురించి పదేపదే పరిశోధన కథనాలు వచ్చాయి.

ఇంటికి వెళ్లగానే భర్త ఆసక్తిగా పత్రికల్లో తన కథనాన్ని చదువుతుంటే గర్వంగా చూసింది.

★

అహ్మదాబాద్‌లో ఎన్ని అందాలో!

పుష్కలమైన సిరిసంపదలు, పరిశుభ్రత, చారిత్రకత, జీవన విధానం, ఇలా ఏ విషయం తీసుకున్నా గుజరాత్‌కున్న స్థానం విశిష్టమైనదే. ఇక అహ్మదాబాద్ ఒకనాటి రాజధాని. ఇప్పుడిది ఆర్థిక రాజధాని అనవచ్చు. సబర్మతి నదీతీరాన షుమారు 600 సంవత్సరాల నాడు నిర్మించిన పురాతన నగరం. పట్టణం అభివృద్ధి చెందుతున్న కొద్దీ, నది కావలివైపున కూడా సంపన్నుల ఆధునిక భవనాలు చక్కని శిల్పరీతిలో విస్తరిస్తున్నాయి. ఇక్కడ గుజరాత్ యూనివర్శిటీ దాటిన తరువాత, మనదేశంలో కెల్లా ప్రఖ్యాతిగాంచిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్ క్యాంపస్ వుంది. దీని శిల్పరీతిని విదేశీ పత్రికలు సైతం ప్రత్యేకంగా ప్రశంసించాయి. ఇలా పాతనగరం, కొత్త నగరం అంటూ రెండు విభాగాల మధ్య సబర్మతినది ప్రవహిస్తుంటే, మనకూ ఒక వెనిస్ నగరముందనిపిస్తుంది. ఈ నదిమీద వివిధ ప్రాంతాలలో మూడు బ్రిడ్జిలున్నాయి. ఒకటి ఎల్లిస్ బ్రిడ్జి. ఇది పాతది. రెండవది గాంధి బ్రిడ్జి. మూడవది నెహ్రూ బ్రిడ్జి. ఈ వారం అహ్మదాబాద్ నగరం గూర్చి, అక్కడ ఉన్న పురాతన కట్టడాలగూర్చి, అక్కడి శిల్ప సౌందర్యాన్ని గూర్చి చెప్పుకుందాం...

ఈ నగరం 1411 ఎడిలో అహమ్మద్ షా నిర్మించాడు. ఆ పేరుతోనే షా సబర్మతి తీరాన విడిది చేసినపుడు, ఇక్కడున్న కుందేళ్లు, రాజపరివారపు వేటకుక్కలను చూచి భయపడవలసిందిపోయి వాటిమీద దాడి చేశాయట. ఇది గమనించి, ఇది శౌర్యప్రతాపాలకు నెలవైన ప్రదేశంగా భావించి, ఆయన గురువు అహమ్మద్ ఖాతు గంజ్ బక్ష్ సలహా ననుసరించి ఇక్కడీ నగర నిర్మాణం చేపట్టాడట. ఇలాంటి కథలు ప్రతిచోటా వినవచ్చేవే. ఒక్కవిషయం. అహమ్మదాబాద్‌లో వున్నన్ని పురాతన, చారిత్రక కట్టడాలు మరే నగరంలోనూ చూడలేదు. ఏది చూచినా ఒక రసానుభూతితో పరవశింపజేస్తుంది. వీటిలో మొఘల్ శిల్పకళారీతులు కనిపిస్తాయి. ఇది మొఘలుల పాలనలో నున్నపుడు జహంగీరు, షాజహాన్ వంటివారు ఇక్కడ రాజ ప్రతినిధులుగా వున్నారు. ఆ ప్రభావమే ఈ శిల్పరీతి అనవచ్చు. వీటినొకసారి పరికిద్దాం.

సిదీసయ్యద్ మసీదు

ఇది అహమ్మద్‌షా బానిస అయిన సిదీసయ్యద్ 1572 ఎడి లో నిర్మించాడట. ఆనాడు బానిసలుగా వచ్చినవారు తమ శక్తిసామర్థ్యాలతో చక్రవర్తులను మెప్పించి పెద్ద పదవుల నందుకోవటం, ఒక్కోసారి సర్వ సైన్యాధిపతిగా ఎదగటం ముస్లిం పాలనలో కనిపిస్తుంది. ఇది విస్తారమైన కట్టడం కాకపోయినా అందాలరాశిగా ప్రపంచ ఖ్యాతి గాంచింది. దీని ఆర్చిలకమర్చిన జాలీలు అద్భుత కళాకృతులు. వీటిలో తలమానిక మనదగ్గ వాటిని మధ్య ఆర్చిమీద అమర్చారుట. అయితే దానిని బ్రిటిషువారు పట్టుకుపోయారు. మిగిలినవాటిలో ఒకటి మాత్రం పూలు, లతలు కలిసి అల్లుకుపోయినట్లు మలచారు. ఈ పాలరాతి శిల్పం పరిపూర్ణ సమతూకంతో కనుల విందు చేస్తుంది. దీని ఫోటోలు ఎన్నిచోట్లనో కనిపిస్తాయి. అహ్మదాబాద్ నగరానికిదొక ముద్రికగా ప్రఖ్యాతిగాంచింది. ఈ జాలీ కిటికీలు ఎంతటి మనోహర రూపాలంటే, వీటి నమూనాలను చెక్కలో మలచి, న్యూయార్కు, కెన్సింగ్‌టన్ మ్యూజియంలలో ఇప్పటికీ ప్రదర్శనకుంచారు.

రాణి రూపమతి మసీదు

సుల్తాన్ వారి హిందూరాణి రూపమతి, 1430-40 ఎ.డి కాలంలో భద్రాకోట సమీపంలో నిర్మించిన ఈ కట్టడం, హిందూ-పర్షియన్ శిల్పరీతుల మేలుకలయికగా, ఎర్రరాతిలో మలచిన సున్నితమైన అలంకరణలతో అద్భుతంగా వుంటుంది. ఒకప్పుడు దీనికమర్చిన అద్భుతమైన రెండు మినార్‌లు 1818 లో సంభవించిన భూకంపంలో నేలకొరిగాయట.

వాటిని చూస్తే మానవ మేధ ఎన్ని కొత్తపుంతలు తొక్కుతుందో, ప్రకృతి వనరులను తనకు సుఖప్రదంగా మలచుకుని అనుభవించటానికి ఎన్ని ప్రయత్నాలు చేస్తుందో అనిపిస్తుంది. ఇంతపెద్ద మసీదులోనూ ఎండ పొడ


జుమ్మామసీదు


సిద్దిబషీర్ మినార్



సిదీసయ్యద్ మసీదు

రాణి రూపమతి మసీదు

రాణిసిప్రి మసీదు

లోనికి రాదుకాని, గాలి, వెలుతురు సమృద్ధిగా లభిస్తాయి. మసీదుపైనున్న డోముల అమరికతోనూ, బాల్కనీలకమర్చిన జాలీలతోనూ ఈ విశిష్టత సాధించారు.

మహాఫిజ్‌ఖాన్ మసీదు

మరికొద్ది దూరంలో మధురం థియేటర్‌కు ఎదురుగా వుంది. దీని సౌందర్య వైభవమంతా దీని మినార్‌లలోనే వుంది. అద్భుతమనిపించి ఎంతసేపైనా అలా చూస్తుండిపోతాము. దీని పర్షియన్ శిల్పరీతికి లోపల హిందూ సాంప్రదాయంలో మలచిన శిల్పమాలికలకూ అద్భుతమైన సామరస్యం సాధించారు. ఇది 1492 లో నిర్మించిన కట్టడం.

ఇక్కడొక సందేహం రావచ్చు- అన్నీ మసీదుల గురించే చెప్పుకుంటున్నామేంటని? 15వ శతాబ్దం నుంచీ ప్రాచీన కట్టడాలలో ఎక్కువగా మసీదులు, కోటలే కనిపిస్తాయి. అందులో అహ్మదాబాద్ కట్టడాలలో మనదేశంలోని మిగిలిన ప్రాంతాల కంటే, ఒక విశేషమేమంటే, ఇక్కడ సౌందర్యానికీ సమతూకానికీ వున్న ప్రత్యేక ప్రాధాన్యత. ఇవన్నీ మన జాతీయ సంపదే కదా! ఈ గడ్డమీద వికసించిన ప్రతి పుష్పసౌరభం మనదే, మనకోసమే.

రాణిసిప్రి మసీదు

ఇది ఆస్టోడియా మెయిన్‌రోడ్డు మీద వుంది. ఎర్రరాతిమీద సున్నితమైన శిల్పసంపదతో, జైనశిల్ప సాంప్రదాయాన్ని పోలివుంది. ఇది మహమ్మద్ షా బేగరాకు రాణి అయిన సిప్రి, 1514 లో నిర్మించినదట. ఇక్కడ దీన్ని మస్జిద్-ఇ-నగిన అంటారు. అంటే మసీదుల్లో కెల్లా రత్నం వంటిదని. ఒక పక్కగానున్న ఈ మసీదుకు రెండు మినార్లు చక్కని శిల్పసంపదతో అమర్చారు. రెండవ పక్కనున్న కట్టడంలో రాణి సిప్రి సమాధి వుంది. ఈమెకు రాణి అస్ని అనే పేరు గూడా వుండేదట. దీని నిర్మాణం, నిస్సందేహంగా హిందూ సాంప్రదాయంలో వుంది.

జుమ్మా మసీదు

ఇది పాతవూరిలో వుంది. సన్ననిరోడ్డు. చిల్లర దుకాణాలు. దీనినిప్పుడు గాంధీరోడ్డు అంటారు. ఇక్కడుండే కోలాహలంతో దీనికున్న చిన్నగేటును గమనించటం కూడా కష్టమే. కానీ లోనికి వెళితే అతివిశాలమైన ప్రదేశంలో నిర్మించిన విస్తారమైన కట్టడం. ఇది మహారాజే (అహమ్మద్ షా) 1423లో స్వయంగా నిర్మింపజేశాడు. మసీదుకు ముందు 2 ఎకరాల ఖాళీస్థలం సిమెంటు చేసి వుంది. చుట్టూ వచ్చినవారుండటానికి గదులు. వీటికి వరండాతోసహ దీర్ఘచతురస్రాకారంలో నిర్మించారు. మధ్యలో పెద్ద నీటితొట్టె నిండా నీరుంది. ప్రార్థనకు ముందు పాదప్రక్షాళన అవసరం కదా!

అసలీ నగర నిర్మాణమే జుమ్మా మసీదు చుట్టూ పరచుకుంది. దైనికకలాపాలన్నీ దీనిచుట్టూ అల్లుకున్నవి. దీని నిర్మాణరీతి, ఒలికించిన సౌందర్యరాసులు, నగరానికొక మణి దీపంలా భాసించేవి. తూర్పుదేశాలలోని సుందర నిర్మాణాలలో ఒకటిగా దీనిని గుర్తించారంటే, అది అతిశయోక్తి కాదు. ముఖ్యంగా దీని ముందుభాగాన, ఔన్నత్యం ఉట్టిపడే ఆర్చీలు, వాటికి మలచిన శిల్పసౌందర్యంలో దృశ్యమానమౌతున్న ఒక లయ, దాని అందాలు చూచితీరాలి. ఇక కిటికీలకమర్చిన రాతిచెక్కడాల సుందరరూపాలు చూస్తే, మనస్సును కదలించే సౌందర్యం ఎన్ని రీతులుగా వుంటుందోనని ఆశ్చర్యపోతాము. దీనికమర్చిన మినారత్‌లు 1819 లో కూలిపోయాయట... బహుశా భూకంపంలో ఈ పక్కనే బాద్‌షాహ జిరో అని వుంది. ఇక్కడ ఈ నగర నిర్మాత, మహారాజైన అహ్మద్ షా, సమాధి వుంది.

సిద్ధిబషీర్ మినార్లు (మసీదు)

ఇది రైల్వేస్టేషన్‌కు దగ్గర్లో, సారంగపూర్ దర్వాజాకు బయట వుంది. ఆనాటి నగరాలన్నీ చుట్టూ ప్రాకారాలతో వుండేవిగదా! అహ్మదాబాద్ కున్న ప్రాకారంలో ట్రాన్ దర్వాజా (మూడు దర్వాజాలు కలసి) లాల్‌దర్వాజా, సారంగపూర్ దర్వాజా లాంటివి వున్నాయి. ఈ మసీదు సారంగపూర్ దర్వాజాకు బయటగా వుంది. చాలా చిన్నదైనా, బహు ప్రఖ్యాతిగాంచింది. కారణం ఏ మినారత్‌కైనా పైనున్న ఆర్చిని చేతితో కొద్దిగా కదిపితే కదులుతుంది. అంతేకాదు. దీని కదలికకు అనుగుణంగా అవతలివైపునున్న మినారత్ కూడా కదులుతుంది. అందుకే దీనిని సారంగపూర్ ఊగే మినారత్‌లనీ, ఊగే మినారత్‌లనీ అంటారు.

అహ్మదాబాద్‌లోని ఇతర మసీదుల వలెనే ఇక్కడగూడా హిందూ ముస్లిం శిల్ప సాంప్రదాయాల సమాహారం దర్శనమిస్తుంది. ఈ మినారత్‌లు అపురూపమైన అందాలతో కనులను లాలిస్తుంటాయి. ఒక్కో మినారత్‌కూ మూడు అంతస్థులున్నాయి. ఒక్కో అంతస్థు చుట్టూ మలచిన శిల్పం సౌందర్యానికి పరాకాష్ఠ. ఇదొక విశిష్టరూపం. మిగిలినవేవీ సాటిరావు. ఆ అందాలు దానికే పరిమితం. కాని ఇక్కడి సందర్శకులలో ఈ అందాలనాస్వాదించేవారు అరుదు. అందరూ ఈ ఊగటం చూచేవారే. ఇక్కడి గైడ్స్ సందర్శకులను ఈ మినారత్‌ల మీద కెక్కించి అదేపనిగా ఊపుతుంటే దీని రక్షణకొరకు ప్రభుత్వం దీనిని మూసివేసింది. ఇప్పుడెవ్వరినీ లోపలకనుమతించరు.

ఇక్కడ రెండు ప్రశ్నలున్నాయి. ఈ మినారత్‌లు ఎలా ఊగుతున్నాయి? అనేదొకటి. రెండవది. ఇక్కడ తరచూ సంభవించే భూకంపాల వల్ల చాలా మసీదులలో మినారత్‌లు నేలకొరిగినా ఇవి మాత్రం 600 సంవత్సరాలుగా ఎలా నిలబడగలిగాయి. అవి.. ఇది ఈనాటికీ అంతుపట్టని అద్భుతంగానే మిగిలిపోయింది. పైగా దీనికి పక్కనేవున్న రైల్వేస్టేషన్ వలన 24 గంటలు భూమి అదురుతూనే ఉంటుంది. అదిసైతం దీనినేమీ చేయలేకపోయింది. పునాది నిర్మాణంలో పరిపూర్ణత సాధించి ఈ పరస్పర కదలికలు సాధించారని కొందరి అభిప్రాయం. సరే! ఈ పరిపూర్ణత ఎటువంటిదో మాత్రం ఎవరికీ అంతుబట్టలేదు.

ఇక్కడో విషయం చెప్పుకోవాలి. ఇక్కడకు దగ్గరలోనున్న గోమతీపూర్‌లోని రాజపూర్ బీబీ మసీదులో కూడా ఇలాంటి ఊగే మినారత్‌లున్నాయి. వీటి రహస్యాన్ని కనిపెట్టాలని వీటిలో ఒక మినారత్‌ను పడగొట్టి పరీక్షించారట. ఫలితంగా మాత్రం దీని రహస్యమేమి తెలియలేదుగాని, ఒక అసాధారణ కట్టడం మాత్రం నేలకూలింది.

అబ్బురపరచే నిర్మాణ విన్యాసంతో, ఇన్ని శతాబ్దాలకు పూర్వమే ఇంతటి పరిపూర్ణతను సంతరించుకున్న ఈ కట్టడం, ఈ మసీదులో కొంతభాగం నేలమట్టమైనా, దానిప్రభావం ఈ మినార్లపై పడకుండా నిలచివున్నదంటే, ఆ సిద్ధిబషీర్‌కు జేజేలు పలుకవలసిందే.

ఇక్కడొక విషాదకరమైన వార్త. ఈ మధ్య కచ్‌లో సంభవించిన భూకంపంలో అహ్మదాబాద్‌లో కూడా కొన్ని కట్టడాలు దెబ్బతిన్నాయి. వాటిలో ఈ సిద్ధిబషీర్ మినార్లు కూడా వున్నాయని తెలిస్తే ఎంత బాధపడ్డామో కదా! 600 సంవత్సరాలుగా ఎన్ని ప్రకృతి వైపరీత్యాలనైనా తట్టుకుని, నిలబడ్డ ఈ కట్టడం ఈనాటికి అంతరించింది. కాలమనేది ఎంతటి వానినైనా మింగివేస్తుందిగదా!

★

కథ

ఫ్రెండ్స్

- రాధాకృష్ణమూర్తి

ఆ శరత్కాలపు ఉదయం ఎంత చల్లగా, ప్రశాంతంగా వుందని! ఆ పరిసరాలనాస్వాదిస్తూ, కమ్మని కాఫీ సేవిస్తూ, మా పెరట్లో పచార్లు చేస్తున్నాను. ఏక్కడ నుంచి వచ్చాయోగాని, నాలుగు పిల్లి పిల్లలు, మా పెరడంతా తిరుగుతూ స్వేచ్ఛగా, హాయిగా ఆడుకుంటున్నాయి, ఈ లోకమంతా తమదేనన్నట్లు. వాటికి ఒక నెల వయసుంటుందేమో! చిన్న చిన్న బొమ్మల్లాగున్న ఆ కూనల్ని, మా మనవడూ మనవరాలూ చూశారు. ఇక వాళ్ళ ఆనందానికి అవధులు లేవు. వాటితో ఆడుతూ కేరింతలు కొట్టడం మొదలు పెట్టారు. అవి గూడా వీళ్ళను చూచి ఏమీ భయమనేది లేకుండా చిన్న చిన్న వాటి తోకలనూపుతు, వీళ్ళతో హాయిగా ఆడుకుంటున్నాయి. ఈ తతంగమంతా మా అమ్మాయి చూచింది. గట్టిగా కేకలు వేస్తూ

"వాటిని చేరనివ్వకండి. పిల్లులు ఇంట్లో చేరాయంటే వాటిని వదిలించుకోవటం మన తరం కాదు. పైగా వీటితో రకరకాల ఎలర్జీలు వస్తాయట. డాక్టరు చుట్టూ తిరగలేక చావాలి" అంటోంది.

కానీ పిల్లలు ఈ అరుపులేవీ లెక్కచేసే స్థితిలో లేరు. వాళ్ళ ప్రపంచం వాళ్ళది. ఈ పిల్లి పిల్లలు గూడా ఎక్కడికీ పోకుండా మా పెరట్లోనే మకాం వేశాయి. పిల్లలు స్కూలు నుంచి రాగానే, వాళ్ళకు పిల్లి పిల్లలతోటిదే ప్రపంచం. వేలెడంత తోకలతో బొమ్మల్లాగున్న ఆ ప్రాణులు, మా పిల్లలతో ఎన్ని ఆటలాడేవని! వీళ్ళు వాటికి బిస్కట్లు పొడి చేసి పెట్టటం, పెరుగన్నం పెట్టటం చేస్తుంటే కొద్ది రోజుల్లోనే వీళ్ళు ప్రాణస్నేహితులై పోయారు. మా అమ్మాయి కేకల్ని, పిల్లలు గాని పిల్లులు గాని పట్టించుకున్న పాపాన పోలేదు. ఈమె కూడా పైకి తిడుతోందేగాని, వాటితల్లి వాటికి పాలివ్వటానికి వచ్చిందో లేదోనని వచ్చి చూచి వెళుతుండేది. అది రావటం ఆలస్యమైతే పిల్లముండలు ఆకలికి మాడి పోతున్నాయంటూ, సంకటపడిపోయేది. అవి పిల్లులైతేనేం, తల్లి హృదయమిలాగే వుంటుందేమో!

కొద్ది రోజులు గడచేసరికి వీటి తల్లిని, పిల్లుల్ని పట్టేవాళ్ళు పట్టుకుపోయారని తెలిసింది. ఇక్కడ ఒక తెగవారు పిల్లుల్ని పట్టుకుపోతారట. ఇక అవి తల్లిలేని పిల్లలైపోయాయి. రెండు రోజుల తరువాత వీటిలో ఒక పిల్లి ఎటో పోయింది. దాని బ్రతుకు అది చూసుకుందో లేక ఎవరైనా పట్టుకుపోయారో తెలియదు. ఈ సంఘటనతో వీటిపై జాలి, ఆప్యాయత మరింతైనాయి.

ఇంతలో చలికాలం ప్రవేశించింది. చిన్న ముండలు చలికి తట్టుకోలేవంటూ, ముందున్న వరండా ఖాళీ చేసి ఒక పెద్ద అట్టపెట్టె ఏర్పాటు చేసి, దానికి తెరగూడా తగిలించారు. మళ్ళీ వాటికి వేళకు పాలు పోయటం, బిస్కట్లు, పెరుగన్నం పెట్టటం చేసేవారు. అవి కాస్త పెద్దవైనాయి. పగలంతా వాటితో అవే తన్నుకుంటూ, పోటీలు పడి పరుగెత్తటం, ఉడతల వెంట సీతాకోకచిలకల వెంటపడటం. ఇలా వాటి జీవన చైతన్యంలో మానవుని అసలు లెక్కచేసేవికావు. రాత్రికాగానే అన్నం తిని ఆ పెట్టెలో ముడుచుకుని పడుకునేవి. పదిరోజుల తరువాత ఏమైందో ఏమో, వీటిలో ఒకటి తెల్లవారేసరికి చనిపోయివుంది. దాని "ఫర్" తేనె రంగులో వుండటం వల్ల, అదంటే మనవరాలికి ఎంతో ప్రేమ. దాని మరణం ఆ లేత మనసుల్నెంతో కుంగదీసింది. ఆ రోజంతా ఆ పిల్లి భోజనం కూడా చేయకుండా పడుకుంది. ఇంత త్వరలో ఇంత గాఢమైన అనుబంధం ఎలా ఏర్పడిందో ఆ లేత మనసుకే తెలియాలి.

ఇక మిగిలిన రెండు పిల్లులకూ రక్షణ ముఖ్యం. దీని కొరకు నా పడక్కుర్చీ తీసివేసి అక్కడ వాటికి బస ఏర్పాటు చేశారు. ఇక నా స్థానాన్ని గూడా ఆక్రమించాయి. మా పిల్లలతో ఆడుకుంటూ, వాళ్ళు స్కూలుకుపోగానే, ఇవి బయట తిరిగి వస్తూండేవి. వీటికి పిల్లలతోనే గాని మాతో అసలు పనిలేనట్లుండేవి.

రోజూ వుదయమే వాటికి ఆకలి అవుతుందేమో, మా అమ్మాయి పడుకునే గది కిటికీ వద్ద కొచ్చి, ఒకటి అరవటం. వీటి అరుపులు ఎన్నిరకాలని! ఏమైనా కావాలంటే అరచే అరుపును మనం సులభంగా గ్రహించవచ్చు. మన ముఖం వంక చూస్తూ మ్యావ్ అనేవి. ఇవి నా కిటికీ దగ్గర అరుస్తుంటే, నిద్ర పాడు చేసినందుకు మా అమ్మాయి వాటిని కసురుకుంటూనే, మరో పక్క నవ్వుకుంటూ లేచి వెళ్ళి వాటికి పాలు పోసి వచ్చేది. అలా పాలు తాగి వీటి ఆటల్లో మునిగి పోయేవి. ఈ రెండింటిలో ఒకటి బొత్తిగా పిరికిది. జడిపిస్తే పారిపోయేది. రెండవది మాత్రం సిసలైన రౌడీ. ఎవ్వరికీ జడిసేది కాదు. ఒక్క తల్లిబిడ్డలలోనే ఎన్ని స్వభావబేధాలో! అసలు దీని రాజసం చూచి నేనాశ్చర్యపడేవాడిని. మనం అదిలించినా లెక్కచేయకపోతే పోయింది. ఎదిరించినట్లు మనకాళ్ళ సందున దూరి మరీ దూసుకుపోయేది. మనం ఏదో ఆలోచనలో మునిగివున్నప్పుడు దాని తోకతో మన కాళ్ళను రాస్తూ పోయేది. అది మన స్పర్శను కోరుకుంటుందేమో! మన లాలింపు కోసం వువ్విళ్ళూరుతుందేమో! ఎవరెంత జడిపించినా లెక్కచేయకుండా అది చేయదలచుకున్నది చేసి తీరేది. దీనంత రౌడీ ముండను నేనెక్కడా చూడలేదు.

ఇంతలో ఆ రెండవ పిల్లికూడా ఎటో పోయింది. ఇక మిగిలింది రౌడీయే. ఇప్పుడిది కాస్త పెద్దదయింది. అన్నట్లు వీటన్నింటికీ మా పిల్లలు పేర్లు పెట్టారు. అందులో దీని పేరు "పుస్సీ". దీనికి చెట్లెక్కి ఉడతల వెంటపడటం మహా సరదా. మా పెరట్లో వున్న పెద్ద చెట్లన్నీ ఎక్కేది. ఒకరోజు మా వేపచెట్టు ఎక్కి చిటారుకొమ్మ వరకూ వెళ్ళిపోయింది. ఆ చివరి రెమ్మల మధ్య పట్టు దొరకలేదేమో, అక్కడ నుంచి మా పక్క ఇంటి రెండవ అంతస్థుపైకి దూకింది. దాదాపు 30 అడుగుల ఎత్తు. అక్కడ నుంచి కిందికి మెట్లు కట్టలేదు. పైనున్న చెట్టు అందుకోలేదు. అది బాగా గాభరా పడిపోయింది. దీనంగా అరుస్తూ అటూ

ఇటూ ఆ మేడ మీదే తిరుగుతోంది. పిల్లి అరుపుల్లో తేడాలు గమనిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఆ ధ్వనిలో ఆక్రందన స్పష్టంగా తెలుస్తోంది. మా మనవరాలు ఈ అరుపులు పసిగట్టి, పెరడంతా వెదికింది.

"పక్క ఇంటి రెండో అంతస్థు నుంచి వస్తోందా అరుపు. "పుస్సీ" పైన చిక్కుబడి పోయింది. ఏడుస్తోంది. ఎలాగైనా దింపాలి" అంటూ దీని గొడవ మొదలైంది.

మెట్లు లేని ఆ ఎత్తుకెక్కడమెలా? దగ్గరలో ఎవరో ఇల్లు కడుతున్నారు. వాళ్ళను బతిమాలి, పెద్ద నిచ్చెన, ఒక కూలివాణ్ణి తీసుకువచ్చాను. వాడు అతి కష్టంమీద పైకెక్కి, పుస్సీని మా వేప చెట్టు పెద్ద కొమ్మ మీదకెక్కించాడు. అది నెమ్మదిగా చెట్టు తిగి వచ్చింది. అది షాక్‌కు గురై గడగడ వణకుతోంది. మా అమ్మాయి గోరువెచ్చటి పాలుపోసి, అది తాగుతూంటే, దాని వీపుని నిమురుతూ కూర్చుంది. ఆ సమయంలో మా అమ్మాయి పడ్డ జాలి, ఆవేదన ఇంతింతకాదు. ఎంతైనా మాతృహృదయంలోని ఆర్ద్రత మన ఊహకందనిది.

ఒకరోజు నేను వచ్చేసరికి పుస్సీ నా పరుపు మీద పడుకుని గాఢ నిద్రలో వుంది. ఇలా రోజూ పరుపుల మీదో, సోఫాల మీదో తప్ప పడుకునేది కాదు. రోజూ వాటి కవర్లు వుతుక్కుంటూ తిట్టుకుంటూ, మళ్ళీ అంతలోనే నవ్వుకుంటూ వుండేది మాఅమ్మాయి. దీని వి.ఐ.పి. అలవాట్లు పడలేకుండా వున్నామంటూ, ఒక చిన్న పుల్ల బెత్తంలాగ తయారు చేశారు. దీనికీ విరుగుడు కనిపెట్టింది పుస్సీ. మనం అరచి తిట్టి బెత్తంతో ఒక దెబ్బ వేయగానే, మనముందే మనకు అడ్డంగా నేలమీద పడుకునేది. ఇంక ఎన్ని దెబ్బలైనా వేయి అది లేచేదికాదు. ఇన్ని మొండి వేషాలిది ఎక్కడ నేర్చిందో! దీనికి గ్లాసుతో పాలు తీసుకువస్తూంటే మా అమ్మాయికి ముందు ఇది నాతో తోకపైకెత్తి అడుగులు వేస్తూ వచ్చేది. ప్లేటులో పోసిన పాలు గోరు వెచ్చగా వుంటేనే తాగేది. చల్లగా వుంటే ముట్టుకునేదికాదు. ఇదంతా చూడముచ్చటైన సన్నివేశం. ఎంతైనా దాని జాతి స్వభావం అది మానదుగదా! అప్పుడప్పుడు ఎలుక పిల్లల్ని పట్టుకుని తినేది. ఆ రోజు వేరే ఆహారం తీసుకునేదికాదు. రాత్రికి వచ్చి నా పడక కుర్చీలో పడుకుని హాయిగా నిద్రపోయేది. దీనికీ విలసాలన్నీ ఎక్కడ అబ్బాయో మరి. దేనికైనాసరే, జంకూగొంకూ అనేవి దాని డిక్షనరీలో లేదు. ఇలా కుటుంబంలో ఇదొక సభ్యురాలైంది. ఇది కనిపించకపోతే అందరూ దీనికోసం వెదికేవారే.

ఒక్కోసారి బయటకు పోయి వారం రోజులకొచ్చేది. ఎక్కడెక్కడ తిరిగేదో! రాగానే ఇల్లంతా తిరిగి ఒకసారి పరీక్షగా చూసుకునేది. మళ్ళీ యధావిధిగా దాని అల్లరి మొదలు. ఇలా తిరుగుతూనే ఇది పిల్లలు పెట్టేస్థితికి వచ్చింది. ఉన్నట్టుండి మళ్ళీ కనిపించకుండా పోయింది. రెండుమూడు రోజుల తరువాత గాని తెలియదు. ఇది మా మనవడి కబోర్డులో నాలుగు పిల్లల్ని పెట్టిందన్న సంగతి. ఆ మూడు రోజులూ అక్కడే పిల్లలతో సురక్షితంగా పడుకుందన్నమాట. మరో రెండు రోజుల పాటు అది ఆహారం తీసుకోలేదు. పిల్లల్ని ప్రేమగా నాకుతూ, పాలిస్తూ అలాగే ఉండిపోయింది. మూడోరోజు నెమ్మదిగా లేచి కొద్దిగా పాలు తాగింది. మళ్ళీ పిల్లల దగ్గర చేరింది. వాటిని విడిచి వుండేదికాదు.

ఇలా ఒకవారం గడిచింది. ఎందుకనో ప్రసవించిన దగ్గర నుంచి, అది మామూలు స్థితికిరాలేదు. ఒకరోజు మధ్యాహ్నం అది పిల్లల్ని విడిచి వచ్చి పెరడులోని తులసిమొక్కల గుబురులో పడుకుని వుంది. మా మనవరాలు కనిపించగానే, దీనంగా అరిచిందట. ఆ రోజు దీని ప్రవర్తన తలుచుకుంటే ఎన్నెన్నో అతిలోక భావాలు స్ఫురిస్తాయి. వీళ్ళంతా హడావుడిగా దానిని తీసుకువచ్చి వరండాలో పడుకోబెట్టి పాలు పోశారు. బిస్కట్లు పెట్టారు. ఎన్ని చేసినా అది ఆహారం తీసుకునేస్థితిలో లేదు. మరి కొద్దిసేపటికి, కాళ్ళు చేతులూ తన్నుకుంటూ, మెలికలు తిరిగి పోవటం మొదలు పెట్టింది. ఎవరూ దాని బాధ చూడలేక పోయారు. దాని సాహసమంతా ఏ మైపోయిందో! శరీరం దాని స్వాధీనంలో లేదు. ఫోను చేసి వెటర్నటి డాక్టరును పిలిపించారు. ఆయన పరీక్ష చేసి మూడు ఇంజక్షన్లు ఇచ్చాడు. దానికేమీ తగ్గలేదు. స్పృహ వస్తూ, కోల్పోతూ, మళ్ళీ అలాగే తన్నుకుంటోంది. ఆ రాత్రంతా అప్పుడప్పుడు రెండవ రోజు డాక్టరుగారు వచ్చి మరో రెండు ఇంజక్షన్లు ఇచ్చి ఇక చేయగలిగిందేమీ లేదన్నాడు. ఆ రెండవ రాత్రి దాని బాధ చూడలేక లోపలికి పోతూ, మళ్ళీ మనసు నిలువక వచ్చి చూస్తూ గడచిపోయింది. దాని బాధ ఎక్కువవుతుందేగాని తగ్గలేదు.

అది ఏ కర్మను అనుభవించటానికి ఈ జన్మనెత్తిందో! తెల్లవారుతూనే మా పిల్లలు వెళ్ళి దాన్ని పరికించి చూశారు. అప్పటికే దాని ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. పిల్లలు ఏడుపునాపుకుంటూ బెక్కుతున్నారు. చివరికి వాళ్ళే దానిని తీసుకు వెళ్లి ఒక చెట్టు కింద పడుకోబెట్టి, అక్కడ మొక్కలకున్న పూలుకోసి దాని మీద కప్పి వచ్చారు. అందరూ స్నానాలు చేశారు. ఎంతటి విచిత్రమైనవీ బంధాలు! ప్రేమ ఆప్యాయతల మాటున సైతం దుఃఖం అవ్యక్తంగా వుంటుందనిపించింది. ఇదే ఈ జగత్తులోని మార్మికత.

ఇక మిగిలింది నాలుగు పిల్లి పిల్లలు. వీటితో పడలేము. బయట వదిలేయండన్నారందరూ. మా ఇంట్లోవారొప్పుకోలేదు. అలా చేస్తే వాటిని కాకులు పొడుస్తాయి. లేక కుక్కలు పీక్కు తింటాయి. తల్లి లేక పాలు లేక నిరాహారులై మృత్యువుపా[illegible]బడతాయి. నిర్దయులమై వాటిని చంపినవాళ్ళమౌతామని, ఆ తల్లి[illegible]ని పసికూనలను ఏమి చేయలేక పోయాము. మా వనవరాలు మాత్రం

"పుస్సీ వీటిని మనకు అప్పగించి వెళ్ళిందిగదా! మనమున్నామన్న ధైర్యంతోనే అదలా వెళ్ళిపోయింది. వీటిని మనమే పెంచాలి" అన్నది స్థిరంగా.

ఇదొక ఆరిందా అయిపోయింది. ఇలా పుస్సీ వంశపరంపర ఇక్కడ కొనసాగటం మొదలైంది.

ఈ పిల్లి పిల్లల్ని సాకటానికి, పెద్ద అట్టపెట్టె తెచ్చి, వాటినందులో పడుకోబెట్టారు. ఒక పాల సీసా, పీక తెచ్చారు. పైగా డాక్టరు సలహాలు. రోజూ వాటికి నాలుగు సార్లు పాలు పట్టడం. కొంతసేపు బయట తిరగనిచ్చి, నడక నేర్పటం మళ్ళీ పెట్టెలో వేసి ఫ్యాను కింద పడుకోబెట్టటం. అవి పక్క తడిపితే, ఆ కింద వేసిన న్యూస్ పేపర్లు మార్చటం. పిల్లలకు వేసవి సెలవులు కావటంవల్ల ఈ పనులన్నీ సక్రమంగానే సాగిపోతున్నాయి.

వీటన్నిటిలో అసలైన విచిత్రం ఏమిటంటే మొదట్లో అసలు పిల్లుల్ని ఇంట్లోకి చేరనివ్వద్దని వాటి "ఫర్" వల్ల ఆస్తమా లాంటి ఎలర్జీలు వస్తాయనీ ఎంతో గోల చేసిన మా అమ్మాయి, ఇప్పుడు సరిగ్గా వేళకు పాలసీసా పట్టుకుని, పెట్టె దగ్గరకు రావటం, అన్నిటీని ఒకేసారి బయటకు తీస్తే, పాలకోసం ఎగబడతాయని, ఒక్కోదాన్ని తీసి పాలు పట్టించటం, అవి గూడా ముందలి కాళ్ళు రెండు పైకెత్తి, పాలసీసా పట్టుకుని తాగటం.

మా అమ్మాయి గూడా "దానికి పాలు కొంచెం తక్కువైనాయి, ఇది ఎక్కువ తాగేసింది. అందుకే కక్కేస్తోంది" అనుకుంటూ వాటి పోషణ మీద చూపే శ్రద్ధ. వీటి పని అంతా చేసి చేతులు కడుక్కోవటానికి డెట్టాల్ తెచ్చారు. ఈ హంగులన్నీ చూస్తూ నేనేదో ఆలోచనల్లోకి జారి పోయేవాడిని.

ఈ పిల్లులు నడక నేర్చాయి. మా పిల్లలకు వీటితోనే వ్యాపకం. వీటిని ఒడిలో కూర్చోబెట్టుకోవటం. అవి వీళ్ళబట్టలు పట్టుకు లాగుతూ ఆడుకోవటం. దింపబోతే దిగకుంగా దొరికిన బట్ట అంచు పట్టుకుని వేళ్ళాడటం. "మ్యావ్" అంటూ వాటి అనంగీకారాన్ని తెలియజేయటం. వీళ్ళు ఇవన్నీ చూచి మరీ మురిసి పోవటం. ఇవన్నీ చూస్తే, ఎదుటి వారి ప్రేమను చొరగొనటంలో వున్న ఆనందం ఎంతటిదోననిపిస్తుంది. అవి జంతువులే అగుగాక, ఈ జగత్తులో కొన్ని ప్రాకృతిక ధర్మాలు మారవనిపిస్తుంది. ఇవన్నీ చూచినకొద్ది ఈ సృష్టిలో మరో అద్భుత పార్శ్వాన్ని దర్శించాననిపిస్తుంది.

మరో అద్భుత పార్శ్వం మా అమ్మాయిలో చూచాను. స్త్రీ హృదయంలో మాతృత్వం నిండుగా నిక్షిప్తమై ఉంటుంది. పసిపిల్లను చూచి మానవులుకాని, జంతువులుకాని బేధం లేకుండా అది స్పందిస్తుంది.ప్రకటితమవుతుంది. దీనికి తరతమ భేదాలు తప్ప మినహాయింపు లేదు. ఇది సృష్టిలో ప్రతిష్టింపబడిన ప్రాథమిక ధర్మం. ఇక మరో విధంగా చూస్తే ఎవరికి ఏ జన్మలో రుణానుబంధాలు ఏర్పడివున్నాయో! ఇవన్ని బాకీలు తీర్చుకోవటమేగా! ఈ జగత్తంతా ఇలాగే ఉంటుంది.

ఏదిఏమైనా పుస్సీ దాని చైతన్యం విభవం నా స్మృతిపథంలో సజీవంగా నిలచిపోయాయి.

★

నవ్వుల్ - పువ్వుల్

సాయం

తల్లి: ఇవాళ నేను గులాబ్‌జామ్ చేయాలనుకుంటున్నా. నాకు ఎవరు సాయం చేస్తారు?

టింకు: అమ్మా! నేనున్నాగా.

తల్లి: నాన్న రాత్రి రెండు కొత్త పెన్నులు తీసుకొచ్చారు. మొదట ఎవరు తీసుకుంటారు?

టింకు: నేనున్నాగా.

తల్లి: ఇల్లు శుభ్రం చేయాలనుకుంటున్నాను. నాకు ఎవరు సాయం చేస్తారూ?

టింకు: ఏమ్మా! అన్నీ నేనే చేయాలా? ఈ ఒక్క పనిలోనైనా అన్నయ్య సాయం తీసుకోవచ్చుకదా.

* * *

కుక్క తోక

(తాతయ్యవాళ్ల కుక్కను ఒకడు ఆటపట్టిస్తుంటాడు)

తాతయ్య: ఇదిగో! దానికి కోపం ఎక్కువ. కదిలించకు.

వ్యక్తి: ఏం చేస్తుందేంటి?

తాతయ్య: దాని చెవి లాగితే నీ చెవి కరుస్తుంది. దాని జుట్టు పీకితే నీ వెంట్రుకలు పీకుతుంది.

వ్యక్తి: (నవ్వుతూ) దాని తోక లాగితే...

* * *

గాడిద

భార్య: పాప ఎందుకేడుస్తోందండీ!

భర్త: అదిగో ఆ గాడిద మీద ఎక్కి ఊరేగుతుందంట. అదేమో వీధి చివరలో వుంది.

భార్య: భలేవారే! మీరుండగా ఇంక అదెందుకు? కాసేపు పాపను వీపు మీద ఎక్కించుకుని అటూ ఇటూ నడిస్తే సరి.

దిండు కోసం...

(ఇద్దరు సోమరులు ఒక మంచంమీద పండుకుని నిద్రపోతుంటారు. ఇద్దరూ ఒక దుప్పటే కప్పుకుంటారు. ఓ దొంగ వచ్చి దుప్పటి లాక్కెళుతుంటాడు.)

మొదటివాడు: దొంగ దుప్పటి లాక్కెళుతున్నాడు. కాస్త లేచి పట్టుకోరా.

రెండవవాడు: ష్‌... అరవకు! వాడు దిండు కోసం మళ్లీ వస్తాడు. అప్పుడు పట్టుకుందాంలే!

* * *

అంత్యక్రియలు

బాస్: (ఫోన్‌లో) ఆ...ఎవరు మాట్లాడేది?

అవతలి వ్యక్తి: నేను మీ ఆఫీసులో పనిచేసే రాహుల్ వాళ్ల తాతయ్యనండీ. ఓసారి వాణ్ణి పిలుస్తారా... కాస్త మాట్లాడాలి?

బాస్: ఏంటి? మీరింకా బతికే వున్నారా? మరి.. మీరు చనిపోయారని, అంత్యక్రియల్లో పాల్గొనడానికి వెళుతున్నానని అతను చెప్పాడు!

అవతలి వ్యక్తి: ఆ...

* * *

దహనం

(జూలో ఓ వ్యక్తి ఏడుస్తుంటాడు. అతని దగ్గరకు ఓ మహిళ వస్తుంది)

మహిళ: ఎందుకు ఏడుస్తున్నారండీ?

వ్యక్తి: అదా... ఇవాళ ఒక ఏనుగు చనిపోయింది.

మహిళ: ఓ...మీకు ఆ ఏనుగంటే చాలా ఇష్టమా? అందుకనే ఏడుస్తున్నారా?!

వ్యక్తి: కాదండీ! ఇప్పుడు ఆ ఏనుగును దహనం చేయాలి? అందుకు ఎన్ని కట్టెలు కావాలా అని!

ఎన్నిసార్లు?

తల్లి: లడ్డూల డబ్బా దగ్గరకు వెళ్లొద్దని నీకు ఎన్నిసార్లు చెప్పాలి?

సన్నీ: ఇంక చెప్పక్కర్లేదమ్మా. ఇదే ఆఖరుసారి.

తల్లి: అదీ అలా బుద్ధిగా వుండాలి.

సన్నీ: అదేం లేదు! లడ్డూలన్నీ అయిపోయాయి. అందుకని.



నీటిలో నివసించే సాలెపురుగు

గాలి పీల్చుకుంటే ఊపిరి ఆడుతుంది. ఊపిరి ఆడితేనే మనుషులుగాని, జంతువులుగానీ బతికి బట్టకట్టవచ్చు. క్షణం సేపు గాలిపీల్చుకోకపోతే మనం ఉక్కిరిబిక్కిరి అయిపోతాం. అందుకే నీటి గర్భంలోకి అనంత విశ్వాంతరాల్లోకి వెళ్ళే మానవులు వెంట ఆక్సిజన్‌ను తీసుకుపోతుంటారు. కానీ అలాంటి అవకాశం జంతువులకు వుండదు. అయితే ఈ విషయంలో ఓ చిన్న జీవిమాత్రమే సంపూర్ణతను సృష్టించుకుంది. అదే నీటి సాలె పురుగు. ఈ నీటి సాలెపురుగు నీటిగర్భంలో కొన్ని గంటలు, రోజుల తరబడి నివసించగలుగుతుంది. అంతేకాదు. అలా నీటిలోనే నిద్రపోతుంది. నీటిపైన కొంత తేలుతూ కొంత నీళ్ళలోనే ఉండి పోగలదు. అయితే ఈ సాలెపురుగు అలా కొంతకాలంపాటు నీళ్ళలో ఎలా ఉండగలుగుతుందన్నది ఆశ్చర్యపరచే అంశం. ఇది మొదట బాగా వెడల్పయిన ఎయిర్‌ప్రూఫ్ సాలెగూడును నీటి మొక్కల సహాయంతో నిర్మించుకుంటుంది. ఈ గూడు గాలిని పోనివ్వకుండా ఉండగలదు. ఈ విధంగా అనుకూలంగా వుండే తన గూడుమూలంగా అది కావాలనుకున్నప్పుడు గాలి పీల్చుకోవడానికి పైకి వచ్చి ఆ తర్వాత నీళ్ళలోకే వెళ్ళి ఉండిపోగలుగుతుంది. ఈఎయిర్ ప్రూఫ్ సాలెపురుగు పైన మూతబడినట్టుగా వుండి అడుగుభాగం మాత్రం తెరచి వుంటుంది. పీల్చుకున్న గాలి, గూడులో నిలువ ఉంచుకున్న గాలి అయిపోయాక, ఆపత్కాలంలో, ఊపిరాడకపోతే వెంటనే గూడు పైభాగం పగులగొట్టుకొని పైకివస్తుంది.

తెలుసా!

కరాటే కథ

ప్రపంచవ్యాప్తంగా ఆయుధం లేకుండా ఆత్మరక్షణ చేసుకొనే విద్యలన్నింటిలో మేలైందిగా భావిస్తున్న కళ కరాటే. క్రీస్తు శకం 5వ శతాబ్దంలో దక్షిణభారత మత గురువు శ్రీ బోధిధర్మ ఈ విద్యకు రూపకల్పన చేసినట్లు లభించిన సాక్ష్యాధారాలు తెలుపుతున్నాయి. ప్రప్రథమంగా చైనాలోని హేనా రాష్ట్రానికి చెందిన చంగ్‌ఫాన్ పట్టణంలోని 'షావోలిన్' దేవాలయంలో పలువురు బౌద్ధులకు బోధించినట్లు చరిత్ర తెలుపుతున్నది. 'ఒకినావా' లోని ర్యుక్యు' ద్వీపాలలో విశేష ప్రాచుర్యం పొందిన ఈ కళ చైనా, జపాన్ దేశాల్లో అభివృద్ధి చెంది ప్రపంచవ్యాప్తంగా విస్తరించినప్పటికీ, 1901 వరకు రహస్యంగానే కరాటే విద్యను అభ్యసించేవారట. మాస్టర్ ఆన్‌హో ఇటోసూ బోధకుడిగా ప్రథమంగా చైనా ప్రభుత్వం విద్యాలయాల్లో కరాటేను ప్రవేశపెట్టింది. జపాన్‌లో 'కరా' అంటే 'కాళీ' అని 'టె' అంటే చేతులని అర్థం! దీనిలో గోజుర్యూ, షోటోఖాన్, షిటోర్యూ, వాడోక్యూ అనే నాలుగు పద్ధతులున్నాయి. గోజుర్యూ పద్ధతిని చైనా దేశస్థుడు బెజన్ మియాగి ప్రారంభించాడు. 'గో' అంటే 'గట్టి' అనీ, జు' అంటే 'మెత్తని' అనీ 'ర్యూ అంటే 'పద్ధతి' అనీ జపాన్ భాషార్థం. మొత్తంమీద గోజుర్యూ అంటే ఆత్మరక్షణలో బిగువుతో పాటు మెత్తదనాన్ని కలిగి ఉండే పద్ధతి. ప్రపంచవ్యాప్తంగా అతి ప్రావీణ్యుడిగా పేరుగాంచిన 'హన్సీ' గోషియమగుచి' గోజుర్యూలో రెడ్‌బెల్ట్ తీసుకున్నాడు.



ఆమె కోసం ఏన్నో ఆత్మహత్యలు

ఫ్రాన్స్‌ను పాలించిన 15వ లూయీ భార్య పాంపెడార్ మార్క్యూస్‌డీ రాజకీయాల్లో భర్తతోపాటు కీలకపాత్ర వహించింది. స్వతహాగా పాంపెడార్ అందాలరాశి. ఆమెను చూడగానే రాజ్యసభలో ఉన్నవారు రెప్పలు ఆర్పటం మరిచిపోయేవారు. ఆమె అందాన్ని చిత్రాలుగా తీర్చిదిద్దేందుకు చిత్రకారులు పోటీపడేవారు. కాని పాంపెడార్ ఏనాడూ ఆ అవకాశం ఇవ్వలేదు. ఆమె మనస్తత్వాన్ని గ్రహించిన కొందరు చిత్రకారులు రాజదర్బారులో అతికష్టంమీద ఉద్యోగం సంపాదించి తరచూ అమెను చూస్తూ ఇంటిదగ్గర రహస్యంగా ఆమె బొమ్మ గీయటానికి విఫలయత్నాలు చేసి, తీవ్రశిక్షలకు గురయ్యారు. తన చిత్రాన్ని గీయడానికి పాంపెడార్ అంగీకరించకపోవటాన్ని భరించలేక 73 మంది చిత్రకారులు ఆత్మహత్య చేసుకున్నారు. 1721 లో పెద్ద కుటుంబంలో పారిస్ నగరంలో జన్మించిన పాంపెడార్ ఉన్నత విద్యాభ్యాసం చేసి ఆనాటి ప్రముఖ వ్యక్తులతో పరిచయాలు సంపాదించుకుంది. ఆ సమయంలో ఫ్రాన్స్‌లో ఉన్నతశ్రేణి కోటీశ్వరుడు "నోర్‌మాండెట్జి ఇటూలయస్" ను ఆమె వివాహం చేసుకుంది. నాలుగేళ్ళ తర్వాత 1745 లో లూయీతో పరిచయం పెంచుకుని నోర్‌మాండెట్జికి విడాకులు ఇచ్చేసి లూయీని పెళ్ళాడి ఫ్రాన్స్ రాణి అయింది. 1749-56 మధ్య ఏడేళ్ళపాటు ఫ్రాన్స్, ఆస్ట్రేలియా దేశాలకు యుద్ధం జరిగినప్పుడు లూయీకి ప్రత్యేక సలహాదారుగా ఉండి అతనికి ధైర్యం చెబుతూ ఆ యుద్ధంలో ఫ్రాన్స్ గెలుపొందేలా పథకాలు వేసి అతని మనసు దోచేసింది. పాంపెడార్ జీవితంలో తన బొమ్మను ఇతరుల చేత గీయించుకోకుండా భర్త లూయీకి చిత్రకళ తర్ఫీదు ఇప్పించి అతని చేత తన చిత్రాన్ని తయారు చేసుకుంది. ఈమె 1764లో మరణించింది.



కుంకుమ పువ్వు కబుర్లు

కుంకుమ పువ్వు తెలియని వాళ్లు ఉండరేమో. ఒకప్పుడు ఆడవాళ్లు ఇంతేసి కుంకుమ బొట్లు పెట్టుకునేవాళ్లు. ఇప్పుడు అటువంటి ఆచారాలు కాస్త సన్నగిల్లినా ఇంకా చాలా సాంప్రదాయాల్లో అనేక రకాలుగా కుంకుమ వాడకం కొనసాగుతూనే ఉంది. దాని విశేషాలేంటి? సేకరించడం ఎంత కష్టం? వంటి వివరాల్లోకి వెళ్లిపోదామా...

- డా॥కాకర్లమూడి విజయ్

కుంకుమ ఒక మసాలా దినుసు. చాలామంది దీనిని అలంకరణకు వాడుతున్నా, ఇంకా చాలా మంది కుంకుమను వంటల్లో వాడతారు. ముఖ్యంగా ఇరాన్‌లో బిర్యానీ తయారీలో వాడతారు. వంటకాలకి సహజమైన, ఆకర్షణీయమైన రంగునివ్వడంలో కుంకుమను మించింది లేదు.

అయినా మామూలు రంగు పొడికి ఇంత విలువా? అనిపించొచ్చు. ఇది మామూలు విలువ కాదు! సాధారణంగా మసాలా దినుసులు కాస్త ఖరీదైనదే. కుంకుమను మించిన ఖరీదైన దినుసు మరోటి లేనట్టే. కుంకుమ విలువ (బరువుకి బరువు) దాదాపు బంగారంతో సమానం! పెరిగిన డిమాండుతో పాటు కుంకుమని పెంచడానికి అవసరమైన వాతావరణమూ, అటువంటి వాతావరణంలో కూడా చాలా సున్నితంగా పెరిగే లక్షణమూ కుంకుమని అరుదైన పదార్థంగా చేసేశాయి. ఖరీదైనదిగానూ చేశాయి.

పువ్వా? కాయా?

ఇంత అరుదైన దినుసు ఎలా వస్తుంది? అసలు ఇది కాయా, ఆకా, పువ్వా? మనం కుంకుమ పువ్వు అంటాం కానీ... పూర్తిగా అలా అనడానికి కూడా లేదు. ఎందుకంటే అవి పువ్వులోని పోగులు మాత్రమే. ఉల్లిపాయలాంటి దుంపనుండి వచ్చే మొక్కకి వంకాయ రంగులో పూలు పూస్తాయి. పూల రేకలు వంకాయ రంగులో వున్నా, వాటి మధ్యలో నుండి మూడు (మూడంటే మూడే) సన్నని, ఎర్రని దారపు పోగుల్లాంటి స్త్రీ ప్రత్యుత్పత్తి భాగాలు (వీటినే స్టిగ్మాలంటారు) వస్తాయి. 'కుంకుమ' అనే పదార్థం ఇచ్చేది ఈ పోగులే. నిజానికి ఇవే కుంకుమ.

ఈ పోగుల్ని జాగ్రత్తగా వేరుచేసి, ఎండబెట్టి, అలాగే కానీ, పొడిచేసి కానీ వాడతారు. స్వచ్ఛమైన కుంకుమకి చేదు రుచి, ఒక విధమైన ఎండుగడ్డి వాసన వుంటాయి. దానిలో క్రోసిన్ అనే ఒక రకమైన వర్ణకం వుంటుంది. దీనివల్ల మంచి గాఢమైన బంగారు పసుపు రంగు వస్తుంది. ఈ రంగునే అరబిక్ పర్షియన్ పదాల మూలంలో 'జాఫ్రాన్' అంటారు. దానినుండే ఇంగ్లీషులో 'శాఫ్రాన్' మాట వచ్చింది. హిందీలో 'కేసర్' అనీ, ఉర్దూలో 'కాంగ్' అనీ అంటారు.

సేకరించడం ఎంత కష్టమో!

అసలు కుంకుమ పువ్వును సేకరించడం ఎంత కష్టమైన ప్రక్రియో తెలుసా? ఇది అన్ని చోట్లా పెరగదు. పశ్చిమాన మెడిటరేనియన్ నుండి తూర్పున భారతదేశం వరకు కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పెరుగుతుంది. మొత్తం ప్రపంచ వ్యాప్తంగా ఏటా కేవలం 300 టన్నులు మాత్రమే కుంకుమ ఉత్పత్తి జరుగుతుంది. అందులో దాదాపు 94 శాతం ఉత్పత్తి ఇరాన్ నుండి వస్తుంది.

ఇరాన్ కాక భారతదేశం, స్పెయిన్, గ్రీసు, అజర్‌బైజాన్, ఇటలీలలో కూడా కుంకుమ పువ్వు ఉత్పత్తి జరుగుతుంది. ఈ మధ్య న్యూజిలాండ్, కాలిఫోర్నియాలో కూడా కుంకుమ పువ్వు సాగు జరుగుతోంది. అరకిలో కుంకుమ సమకూరడానికి దాదాపు 75000 నుండి లక్ష పూలు కావాల్సి ఉంటుంది. అంటే దాదాపు మూడు లక్షల 'పోగులు' అవసరం! అంటే ఒక ఫుట్‌బాల్ మైదానమంత కుంకుమ పంట అవసరం. అన్ని పూల నుండి పోగులను వేరు చేయడానికి సుమారు 30-35 గంటల పాటు శ్రమపడాలి. పోగులను వేరు చేసిన వెంటనే వీలైనంత త్వరగా గాలి చేరని డబ్బాల్లో పెట్టి ఎండబెడ్తారు. ఇంత కష్టమైంది కాబట్టి కుంకుమకి అంత ఖరీదు, విలువ. ఒక కిలో నాణ్యమైన కుంకుమ పోగులు సుమారు అయిదు లక్షల రూపాయల పైమాటే! మరో మాట - పూల సేకరణ సూర్యోదయానికి ముందే ముగుస్తుంది!

అయితే నాణ్యమైన, నిఖార్సైన కుంకుమ లభించడం కష్టం. ఎందుకంటే దీనిలో కల్తీ చేయడం చాలా విస్తారంగా జరుగుతుంది. యూరప్‌లో మధ్యయుగాల్లోనే కుంకుమని కల్తీ చేయడం ఆరంభమైంది. అలా చేస్తూ పట్టుబడ్డ వారిని 'శాఫ్రాన్ చౌ కోడ్' ద్వారా మరణశిక్ష విధించేవారు. దానిమ్మ పోగులు, రంగువేసిన పట్టుపోగులు, లేదా కుంకుమ పూలలోనే రుచి, వాసన లేని పసుపు రంగు స్టేమెన్లు(పురుష ప్రత్యుత్పత్తి పోగులు) కలిపి కల్తీ చేయడం పరిపాటి. ఇక కుంకుమ పొడిని కల్తీ చేయడానికి వందలాది పద్ధతులున్నాయి. విశేషమేమిటంటే - మన దేశంలో కాశ్మీరులో చాలా నాణ్యమైన కుంకుమ పువ్వు పండుతుంది. కానీ దానిలో చౌకగా దిగుమతి అయిన ఇరాన్ కుంకుమ కలిపి అమ్మేస్తుంటారు!

ప్రాచీనం...

కుంకుమను వైద్యంగానూ ప్రాచీన కాలం నుండి వాడుతూనే వస్తున్నారు. ఈ విధంగా గ్రీసులోనూ వాడారు. యూరోపియన్లు ఆస్తమా, మసూచి, జలుబులకు మందుగా కుంకుమని వాడేవాళ్లు. ఈజిప్షియన్లు దీనిని లైంగిక సామర్థ్యం పెంపొందించేందుకు వాడేవాళ్లు. ప్రస్తుతం దీనిని క్యాన్సర్ నివారణగా వాడుతున్నారు. ఇక క్లియోపాత్రా రాణి అయితే శరీరమంతా కుంకుమ పూసుకుని శరీరానికి కొత్త కాంతులు పొందేవారట. గర్భవతులు కుంకుమ పువ్వు కలిపిన పాలు తాగితే పుట్టబోయే బిడ్డకు మంచి రంగు వస్తుందని కొంతమంది చెపుతారు. గ్రీకు చర్చిల్లో జరిగే పలు ఆచారవ్యవహారాల్లో దీనిని ఉపయోగించేవారంటారు.

తెల్సా

- తొలిసారి కుంకుమ వాడకం గ్రీసులో జరిగింది.
- దాదాపు 700 రకాల కుంకుమ జాతులున్నాయి.
- దాదాపు 2000 పూలు కిలో బరువు తూగుతాయి. వాటినుండి పదిగ్రాముల కుంకుమ వస్తుంది.
- నాణ్యమైన పోగుల చివర్లు కాస్త లేత రంగులో ఎండుతాయి. కల్తీ చేసిన పోగులు మొత్తం ఎరుపు రంగులోనే వుంటాయి.

కాశ్మీరులో మోంగ్రా లేదా లాచా కుంకుమ పండుతుంది. ప్రపంచంలోకెల్లా అతి గాఢమైన ఎరుపు రంగులో ఉండేదీ, అనేక కారణాల వల్ల అతి అరుదైనదీ, అందుకే అతి విలువైనదీ కాశ్మీర్ కుంకుమే!



కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకూ వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫోటోను అతికించి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే.

మరి మా అడ్రస్ కలంస్నేహం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

పేరు: కె. లక్ష్మీ శ్రీకాంత్ రెడ్డి
చదువు: 8వ తరగతి
వయస్సు: 13 సం॥
స్కూలు: సెయింట్ ఇగ్నేషియస్
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: పుస్తకాలు చదవడం, వాలీబాల్ ఆడడం
చిరునామా: కె. లక్ష్మీ శ్రీకాంత్ రెడ్డి
సన్నాఫ్ కె.శివశంకర్ రెడ్డి,
మల్లీయపాలెం, పత్తిపాడు, గుంటూరు.

పేరు: బి. సంధ్య
చదువు: 6వ తరగతి
వయస్సు: 11 సం॥
స్కూలు: శ్రీవాణి విద్యాలయం
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: టీవీ చూడడం
చిరునామా: బి. సంధ్య
డాటరాఫ్ యాదగిరి,
జీలపల్లి, మద్దూరు, వరంగల్.

పేరు: యం.డి. రషీద్ బాబా
చదువు: 7వ తరగతి
వయస్సు: 12 సం॥
స్కూలు: గీతాంజలి ఉన్నత పాఠశాల
లక్ష్యం : టీచర్ కావడం
హాబీలు: పాటలు పాడడం, పుస్తకాలు చదవడం
చిరునామా: యం.డి. రషీద్ బాబా
సన్నాఫ్ యం.డి. పాషా, అచ్చంపేట,
మహబూబ్‌నగర్.

పేరు:ఆర్.కృష్ణవంశీ
చదువు: 5వ తరగతి
వయస్సు: 10 సం॥
స్కూలు: కట్టమంచి
రామలింగారెడ్డి హైస్కూల్
లక్ష్యం: ఇంజనీర్ కావడం
హాబీలు: కార్టూన్లు చూడడం,
చిరునామా: :ఆర్.కృష్ణవంశీ
ఇం.నెం.62/38, చిదంబరరావు వీధి, కర్నూల్.

పేరు: బి.అంజలి బాయి
చదువు: 6వ తరగతి
వయస్సు : 12 సం॥
స్కూలు: జడ్.పి.హెచ్.ఎస్
లక్ష్యం : టీచర్ కావడం
హాబీలు: కథలు చదవడం, పాటలుపాడడం
చిరునామా: బి.అంజలి బాయి
జడ్.పి.హెచ్.స్కూల్, రుక్మిణీపురం,
మాచవరం, గుంటూరు.

పేరు: కె.అక్షయ్ కుమార్
చదువు: 3వ తరగతి
వయస్సు: 8 సం॥
స్కూలు: శ్రీవాణి విద్యాలయం
లక్ష్యం : టీచర్ కావడం
హాబీలు: టీవీ చూడడం
పుస్తకాలు చదవడం
చిరునామా: కె.అక్షయ్ కుమార్
సన్నాఫ్ కె.నగేష్, ధూల్మిట్ట, మద్దూరు, వరంగల్.

పేరు: యం.డి. బురాన్
చదువు: 7వ తరగతి
వయస్సు: 13 సం॥
స్కూలు :గీతాంజలి ఉన్నత పాఠశాల
లక్ష్యం:పోలీస్ ఆఫీసర్ కావడం
హాబీలు:క్రికెట్ ఆడడం,పుస్తకాలు చదవడం
చిరునామా: యం.డి. బురాన్
సన్నాఫ్ జాఫర్,జూబ్లి నగర్,
అచ్చంపేట, మహబూబ్‌నగర్.

పేరు: ఎం.ఆశ్రిత్
చదువు: 6వ తరగతి
వయస్సు: 12 సం॥
స్కూలు :జెమిని
ఇంగ్లీష్ మీడియంస్కూల్
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: పుస్తకాలు చదవటం,
క్రికెట్ ఆడడం
చిరునామా: ఎం.ఆశ్రిత్
కృష్ణాపురం, పమిడి ముక్కల మండలం, కృష్ణాజిల్లా.